News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్

తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :144 | ఖమ్మం | శుక్రవారం, జూలై 12, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి



- స్థలాల కేటాయింపుతో పాటు రాయితీలు కల్పిస్తాం
- విశాఖను ఫిన్‌టెక్ హబ్‌గా తీర్చిదిద్దుతాం
- పీ4 విధానంలో భాగస్వాములుకండి
- సీఐఐ నేషనల్ కౌన్సిల్ సభ్యుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

వివరాలు 2లో..

సీకే న్యూస్ హైదరాబాద్ : 'రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు మంచి ఆలోచనలతో వస్తే తగిన సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రాజధాని అమరావతిలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామంటే స్థలాలు కేటాయిస్తాం. అమరావతిని అద్భుత నగరంగా నిర్మించేందుకు అందరి సహకారం అవసరం. ఈ రాష్ట్రాన్ని పునర్నిర్మించే క్రమంలో పారిశ్రామికవేత్తలకు మెరుగైన రాయితీలు కల్పిస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భరోసా ఇచ్చారు. గురువారం సీఐఐ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) నేషనల్ కౌన్సిల్ సభ్యుల సమావేశంలో అనకాపల్లి జిల్లాలోని మెడ్‌టెక్ జోన్ నుంచి వర్చువల్‌గా సీఎం పాల్గొన్నారు. 'సంక్షేమ పథకాలు పేదరికాన్ని పారదోలేవిగా ఉండాలి. ఇందుకు అందరం కలిసికట్టుగా పనిచేయాలి. గతంలోని ఆర్థిక సంస్కరణల తర్వాత ఇప్పుడు పీ4 మోడల్‌ను (పబ్లిక్, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యం) తీసుకొస్తున్నాం. ఇందుకు సూక్ష్మ, మధ్య, దీర్ఘకాల ప్రణాళికలు అమలు చేస్తాం. పేదరికం లేని దేశాన్ని ఎలా నిర్మించాలో ఆలోచిద్దాం' అని చంద్రబాబు అన్నారు.

**రాజకీయంగా నష్టం కలిగించినా**

'గతంలో సీఎంగా ఉన్నప్పుడు విద్యుత్తు రంగంలో తీసుకొచ్చిన సంస్కరణలతో రాజకీయంగా నష్టం జరిగినా దేశానికి మంచి జరిగింది. దేశంలోనే తొలిసారిగా రెగ్యులేటరీ కమిషన్‌ను ఏర్పాటుచేశాం. ఉమ్మడి ఏపీలో ఓపెన్ స్కై పాలసీ ద్వారా హైదరాబాద్ నుంచి దుబాయ్‌కి విమాన సౌకర్యం తీసుకొచ్చాం. తొలిసారి హైదరాబాద్‌లో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి నాందిపలికాం' అని చంద్రబాబు తెలిపారు.

**ప్రపంచవ్యాప్త ఉపాధి అవకాశాలపై దృష్టి**

'వ్యవసాయరంగంపై ఆధారపడినవారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

# రాబడి పెరగాల్సిందే



- మద్యం తయారీ, విక్రయాలపై నిఘా పెంచాలి
- జీఎస్టీ వసూలులో నిక్కచ్చిగా వ్యవహరించాలి
- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- కీలక శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష

సీకే న్యూస్ హైదరాబాద్ : ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2024-25)లో ప్రతి శాఖ ఆదాయం సాధించి తీరాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర ఖజానాకు ఆదాయాన్ని సమకూర్చే వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్ల శాఖల పనితీరుపై గురువారం తన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. లక్ష్యం మేరకు ఆదాయం ఆర్జించాలంటే శాఖలవారీగా సంస్కరణలు, కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. మద్యంపై వసూలవుతున్న ఎక్సైజ్ సుంకం స్థాయిలో వ్యాట్ ఎందుకు రావడం లేదని ఆరా తీశారు. మద్యం తయారీ కేంద్రాలు, నిల్వ గోదాములు, తరలించే వాహనాలు, విక్రయ దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి.. పన్ను ఎగవేతలను అరికట్టాలని నిర్దేశించారు. పన్ను చెల్లించకుండా మద్యం విక్రయాలు సాగించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాణిజ్య పన్నులశాఖలో అవసరమైతే సర్కిళ్లను పెంచాలని, సిబ్బందిని పక్కాగా నియమించాలని.. తనిఖీల ద్వారా ఆదాయం పెంచడానికి గట్టి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి విభాగం నెలవారీగా లక్ష్యాలను తయారు చేసుకుని, పురోగతిని సమీక్షించుకోవాలన్నారు. గత ఏప్రిల్ నుంచి జూన్ వరకూ వచ్చిన ఆదాయం ఆశాజనకంగా లేదన్నారు. ఇకపై ప్రతి నెలా మొదటివారంలో ఆదాయ లక్ష్యాలపై సమీక్షిస్తానని సీఎం చెప్పారు. ప్రతి శుక్రవారం ఆర్థికశాఖ మంత్రి భట్టివిక్రమార్క సమీక్షిస్తారని తెలిపారు.

> **ఆదాయం తెచ్చిపెట్టే వనరులు, పన్నుల వసూళ్లపై అధికారులు నిక్కచ్చిగా ఉండాలి. సంబంధిత విభాగాన్ని అవసరమైతే పునర్వ్యవస్థీకరించుకోవాలి. ఆదాయం రాబట్టేందుకు వీలైనన్ని సంస్కరణలు చేసుకోవాలి.**
> **సీఎం రేవంత్‌రెడ్డి**

**మద్యం ఆదాయం ఎందుకు పెరగలేదు..**

ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో పొందుపరిచిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఏ నెలకానెలా టార్గెట్ నిర్దేశించుకొని

వివరాలు 2లో..

## 7 కి.మీ.లు.. 6 స్టేషన్లతో ఎల్బీనగర్-హయత్‌నగర్ మెట్రో

### మార్గం డీపీఆర్‌కు తుదిరూపు



నగరంలో మెట్రోరైలు రెండో దశలో ప్రతిపాదిత ఎల్బీనగర్-హయత్‌నగర్ మార్గంలో 6 స్టేషన్లు రాబోతున్నాయి. దాదాపు 7 కిలోమీటర్ల దూరం ఉండే ఈ మార్గంలో సగటున కిలోమీటరుకు కాస్త అటుఇటుగా ఒక స్టేషన్‌ను ప్రతిపాదించారు. జాతీయ రహదారి కావడం, కొన్ని

వివరాలు 2లో..



## వల్లభనేని వంశీని అరెస్టు చేస్తారా?..

### జోరుగా ఊహాగానాలు

కృష్ణా జిల్లా గన్నవరంలోని తెదేపా కార్యాలయంపై దాడి కేసు దర్యాప్తులో పోలీసులు వేగం పెంచారు. పలువురిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించడంతో పాటు, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని 71వ నిందితుడిగా చేర్చి గన్నవరం కోర్టుకు రిమాండ్ రిపోర్టు సమర్పించారు. ఈ నేపథ్యంలో ఆయనను అరెస్టు చేస్తారనే ఊహాగానాలు సాగుతున్నాయి. ఎన్నికల్లో ఓటమి తర్వాత వంశీ నియోజకవర్గానికే రాలేదు. గత నెల 7న విజయవాడలోని నివాసానికి వచ్చిన సమయంలో తెదేపా శ్రేణులు దాడులకు దిగాయి. పోలీసు, కేంద్రబలగాలు రంగప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దాయి. అప్పటి నుంచి వంశీ ఎక్కడున్నారనే సమాచారం లేదు.

## రాష్ట్ర ప్రభుత్వ వాటా 10%కు తగ్గించేలా కేంద్రాన్ని కోరతాం

### రహదారుల నిర్మాణం చేపట్టే బాధ్యత తీసుకుంటా

### పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పవన్‌కల్యాణ్



సీకే న్యూస్ హైదరాబాద్ :రాష్ట్రంలో ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు (ఏఐఐబీ) రుణ సహాయంతో చేపడుతున్న గ్రామీణ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టుకు రాష్ట్రప్రభుత్వ వాటా నిధులు 30% నుంచి 10%కి తగ్గించాల్సిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరుతామని

వివరాలు 2లో..



## రాజులం కాదు.. ప్రజా సేవకులమే

తాము రాజులం కాదని.. ప్రజాసేవకులం మాత్రమేనని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అంతర్జాతీయ కృష్ణచైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యాన గుంటూరు జిల్లా మంగళగిరిలో గురువారం చేపట్టిన జగన్నాథ రథయాత్రను ఆయన ప్రారంభించారు. రాజు వస్తారు.. దేవుడి రథాన్ని కదిలిస్తారంటూ ఇస్కాన్ సభ్యులు అన్న మాటలకు లోకేశ్ పైవిధంగా స్పందించారు. ప్రజలకు సేవచేస్తే పరమాత్ముడికి సేవ చేసినట్లే అనే విషయాన్ని తాత, అమ్మానాన్నలు తనకు నేర్పారని చెప్పారు. ఒకవైపు ప్రజల ప్రోత్సాహం.. మరోవైపు దేవుడి ఆశీస్సులు ఉంటేనే మనం అనుకున్న పనులు చేయగలుగుతామని పేర్కొన్నారు. అనంతరం రథయాత్ర మంగళగిరి పుర వీధుల నుంచి సాగింది.

## ప్రగతికి పునాది భోగాపురం

### అంతర్జాతీయ విమానాశ్రయం నా కల

### 2026 జూన్ నాటికి సాకారం చేస్తా

### ఎయిర్‌పోర్టు నిర్మాణంపై సమీక్షలో సీఎం చంద్రబాబు



సీకే న్యూస్ హైదరాబాద్ :విజయనగరం జిల్లా భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం తన కల అని, దాన్ని సాకారం చేసుకునే అవకాశం ఇప్పుడు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ విమానాశ్రయం రాష్ట్రానికి పెద్ద ఆస్తిగా, ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందే నగరంగా మారుతుందని ఆకాంక్షించారు. దీనిరాకతో తొలిదశలో విశాఖపట్నం, విజయనగరం, మలిదశలో శ్రీకాకుళం జిల్లాలు కలిసిపోతాయని చెప్పారు. ఈ ప్రాంతం ఆర్థిక కేంద్రంగా, పారిశ్రామికాభివృద్ధికి పెట్టనికోటగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ప్రగతికి కీలకం అవుతుందన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులను పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రులు బీటీ జనార్దనరెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, సంధ్యారాణి, పౌరవిమానయాన శాఖ ఉన్నతాధికారులతో

వివరాలు 2లో..

# సర్వర్ డౌన్.. రిజిస్ట్రేషన్లు బంద్

- గురువారం (జూలై 11) ఉదయం నుంచి ఇదే పరిస్థితి
- 140 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల వద్ద బారులు
- రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి రోజూ 70 కోట్ల ఆదాయం
- సాంకేతిక సమస్యతో క్రయవిక్రయదారుల ఇబ్బందులు

వివరాలు 2లో..



## రైతుల అభిప్రాయాల్ని తీసుకుంటున్నం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### మాకు మేమే నిర్ణయం తీసుకోవడం లేదు

వివరాలు 2లో..

### రైతు భరోసాపై అందరితో చర్చిస్తం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



# ప్రగతికి పునాది భోగాపురం

- మొదటి పేజీ తరువాయి

కలిసి చంద్రబాబు గురువారం పరిశీలించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జీఎంఆర్‌కు తొలిసారిగా ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ విమానాశ్రయ పనులను అప్పగించామన్నారు. ఆ సంస్థ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా విమానాశ్రయాల నిర్మాణంలో ప్రముఖ స్థానం దక్కించుకుందని చెప్పారు. '2026 జూన్ నాటికి విమానాశ్రయం పూర్తవుతుందని జీఎంఆర్ ప్రతినిధులు చెబుతున్నా, అంతకు ముందే పూర్తి చేయాలని కోరాను. అందుకు పూర్తి సహకారం అందిస్తామని చెప్పాం. విమానాశ్రయ పనులను పరుగెత్తించాలని, పోలవరం ప్రాజెక్టును తాను ఎలా తరచుగా సమీక్షిస్తున్నానో.. దీన్ని అలా చేయాలని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడికి సూచించాను. శ్రీకాకుళం, విశాఖపట్నం మధ్య ఈ రెండు నగరాలకు 50 కి.మీ. దూరంలో అంతర్జాతీయ విమానాశ్రయం రూపుదిద్దుకుంటోంది. ఫేజ్-1లో విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ రోడ్డు, ఫేజ్-2లో భోగాపురం నుంచి శ్రీకాకుళం, ఫేజ్-3లో శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట చేపలరేవు వరకు రోడ్డు నిర్మాణం పూర్తవుతుంది. జాతీయ రహదారికి సమాంతరంగా దీన్ని అభివృద్ధి చేస్తాం. ఈ రోడ్లు అనుసంధానమైతే పారిశ్రామికాభివృద్ధికి దోహదపడుతుంది. విమానాశ్రయ పనులు 31.8% పూర్తయ్యాయి. శరవేగంగా పనులు జరుగుతున్నాయి. రాష్ట్ర విభజన తర్వాత తెదేపా హయాంలో ఈ విమానాశ్రయానికి అవసరమైన 2,703 ఎకరాలు సేకరించాం. 2023 నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించాం. దురదృష్టవశాత్తూ 2019లో అధికారంలోకి వచ్చిన తింగరోళ్లు మొత్తం నాశనం చేశారు. దీంతో ప్రాజెక్టు పనులు మళ్లీ మొదటికి వచ్చాయి. జీఎంఆర్ సంస్థ రూ.4,700 కోట్లతో మొదటిదశ పనులు చేపట్టింది. 2,203 ఎకరాలు వారి ఆధీనంలో ఉన్నాయి. ప్రభుత్వం వద్ద ఉన్న 500 ఎకరాలు సైతం ఇవ్వడానికి ఆమోదం తెలుపుతున్నాం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

**ఇద్దరూ ఉత్తరాంధ్ర బిడ్డలే**

'విమానాశ్రయ నిర్మాణ సంస్థ జీఎంఆర్ అధినేత గ్రంధి మల్లికార్జునరావు, విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు ఇద్దరూ ఉత్తరాంధ్ర బిడ్డలే. ఈ ప్రాంత అభివృద్ధే ధ్యేయంగా వారు పనిచేస్తున్నారు' అని చంద్రబాబు అభినందించారు. 'విశాఖలోని విమానాశ్రయం ఏటా 28 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందిస్తుండగా, ఈ ఎయిర్‌పోర్టు పూర్తయితే 45 లక్షల మందికి సేవలు అందిస్తుంది. ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అందలం ఎక్కించిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి తాను, పవన్ కల్యాణ్ కట్టుబడి ఉన్నాం. హైదరాబాద్‌లో ఔటర్ రింగ్‌రోడ్డు వల్లే ఎక్కడ నుంచి ఎటువైపు బయలుదేరినా నేరుగా విమానాశ్రయానికి చేరుకుంటారు. దానికి దీటుగా భోగాపురాన్ని అభివృద్ధి చేస్తాం. ఈ ప్రాంత యువత ఉపాధి కోసం ఎక్కడికీ వెళ్లాల్సిన పరిస్థితులు ఉండవు. ఈ విమానాశ్రయం పూర్తయితే రాయగడ, కొరాపుట్, మల్కాన్‌గిరి, ఉమ్మడి శ్రీకాకుళం, తూర్పుగోదావరి, విజయనగరం జిల్లాలకు అనుసంధానం ఏర్పడుతుంది. జాతీయ రహదారి నుంచి ఆరు కి.మీ. రోడ్డు కనెక్టివిటీ, పాత జాతీయ రహదారిలో 12 చోట్ల కనెక్టివిటీ, కూడళ్లను అభివృద్ధి చేస్తాం' అని పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయానికి విజయనగరం మహారాజు దివంగత పీవీజీ రాజు పేరు పరిశీలిస్తామని చంద్రబాబు చెప్పారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు తదితరులు ఈ మేరకు సీఎంకు విజ్ఞప్తి చేశారు.

**అన్నివిధాలా సహకరిస్తాం.. ఆర్నెల్ల ముందే చేయాలి**

విమానాశ్రయ పనులు పరిశీలించిన అనంతరం జీఎంఆర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో ఆ సంస్థ ప్రతినిధులు, విమానయాన శాఖ అధికారులతో చంద్రబాబు సమీక్షించారు. పనులు పూర్తి చేసేందుకు 2026 డిసెంబరు వరకు గడువు ఉందని నిర్మాణ సంస్థ ప్రతినిధులు చెప్పారు. గడువులొద్దు.. ఎప్పటికి పూర్తి చేస్తారో స్పష్టం చేయాలని చంద్రబాబు అడిగారు. 2026 జూన్ నాటికి పూర్తి చేస్తామని చెప్పడంతో.. ఇంకా ముందే పూర్తి చేయాలని నవ్వుతూ అన్నారు. సంస్థ బిజినెస్ ఛైర్మన్ జి.బి.ఎస్.రాజు, డిప్యూటీ ఎండీ ఐ.పి.రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పనుల గురించి వివరించారు. మట్టి పనులు 97 శాతం, రన్‌వే పనులు 32 శాతం, ట్యాక్సీవే పనులు 16 శాతం పూర్తయ్యాయని చెప్పారు. కార్యక్రమంలో కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రిత్వ శాఖ కార్యదర్శి, ఎయిర్‌పోర్టు అథారిటీ ఛైర్మన్, కేంద్ర మాజీ మంత్రి అశోక్‌గజపతిరాజు, జీఎంఆర్ బీసీఎం బి.వి.ఎన్.రావు పాల్గొన్నారు.

**రాష్ట్రంలో ఆరు కొత్త విమానాశ్రయాలు**
**కేంద్ర అధికారులకు సీఎం ప్రతిపాదన**

ఆంధ్రప్రదేశ్‌లో మరో ఆరు కొత్త విమానాశ్రయాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. కాకినాడ- అమలాపురం మధ్య, కుప్పం (చిత్తూరు), దొనకొండ (ప్రకాశం), మూలపేట (శ్రీకాకుళం), దగదర్తి (నెల్లూరు), నాగార్జునసాగర్ వద్ద కొత్త విమానాశ్రయాలు నిర్మించాలని యోచిస్తున్నామన్నారు. ఇందుకు సహకారం అందించాలని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రిత్వ శాఖ కార్యదర్శి, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్, ఇతర అధికారులను కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు, భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో నిర్మాణానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర అధికారులను ఆదేశించారు. కాకినాడ-అమలాపురం మధ్య విమానాశ్రయ నిర్మాణానికి పరిశీలించి నివేదించాలని కేంద్ర అధికారులను కోరారు. ఓర్వకల్లు (కర్నూలు)లో రూ.160 కోట్లతో 800 ఎకరాల్లో నిర్మించిన విమానాశ్రయం 18 నెలలుగా వినియోగించని వైనంపై నివేదిక కోరారు.

**ఎగిరే చేపలా భోగాపురం విమానాశ్రయం**

జీఎంఆర్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు భోగాపురం విమానాశ్రయ టెర్మినల్ నమూనా, ఫ్లయింగ్ ఫిష్‌గా పిలిచే సముద్ర చేప 'ఎక్సోకోయేటస్' నమూనాలను సీఎం చంద్రబాబుకు చూపించారు. పొడవైన రెక్కల సాయంతో నీటి ఉపరితలంపై ఎగిరి, ప్రయాణించగలిగే ఈ చేప ఆకృతిలో విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నట్లు వారు వివరించారు.

# రాబడి పెరగాల్సిందే

- మొదటి పేజీ తరువాయి

ఆదాయం సాధించేందుకు కృషి చేయాలన్నారు. జీఎస్టీ రాబడి పెంచేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని చెప్పారు. ఇందుకు వాణిజ్య పన్నుల శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, పక్కాగా ఆడిటింగ్ చేయాలని ఆదేశించారు. జీఎస్టీ చెల్లింపుల విషయంలో ఎవరినీ ఉపేక్షించవద్దని, నిక్కచ్చిగా వసూలు చేయాలని స్పష్టం చేశారు. పెట్రోలు, డీజిల్‌పై ఆదాయం తగ్గిందని, ప్రత్యామ్నాయంగా ఏవియేషన్ ఇంధనంపై పన్నును సవరించే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఎన్నికలప్పుడు మద్యం విక్రయాలు ఎక్కువగా జరిగినప్పటికీ అంతమేరకు ఆదాయం పెరగకపోవటానికి కారణాలను సీఎం ఆరా తీశారు. అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్ట వేయాలని, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను అరికడితే ఆదాయం పెరిగే అవకాశముందనే అంశంపై సమావేశంలో చర్చ జరిగింది. డిస్టిలరీల నుంచి మద్యం పక్కదారి పట్టకుండా నిఘా పెట్టాలని, అందుకు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని సీఎం ఆదేశించారు.

**రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ఆదాయం పెంచాలి..**

రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్‌మెంట్ ప్రాజెక్టులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని సమావేశంలో చర్చ జరిగింది. గత ఆరు నెలల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో వాణిజ్య భవన నిర్మాణాలు పెరిగాయని, గృహనిర్మాణాలూ పుంజుకుంటాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇప్పటికే రాష్ట్రంలో భూములు, స్థిరాస్తుల రేట్లు భారీగా పెరిగాయని, అదేస్థాయిలో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ద్వారా వచ్చే ఆదాయం పెరిగేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇసుక, ఖనిజ వనరుల ద్వారా వచ్చే ఆదాయం పెరగాలంటే అక్రమ రవాణాను అరికట్టాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో విద్యుత్ వాహనాలను ప్రోత్సహించేందుకు పరిమిత కాలం పన్ను సబ్సిడీ అమలైందని, తిరిగి పన్ను వసూలు చేయటం వల్ల వాహనాల అమ్మకాలపై ఏమైనా ప్రభావం పడిందా అనే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులకు ఆయన సూచించారు. సమావేశంలో తొలుత ఆయా శాఖలు గతేడాది సాధించిన ఆదాయం, ఈ ఏడాది లక్ష్యాలు, సమస్యలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆదాయం పెంపులో ఉన్న అవరోధాలను వివరించారు.

# రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి

- మొదటి పేజీ తరువాయి

. అధునాతన వ్యవసాయ పద్ధతులు, డ్రోన్ సాంకేతికత వారి దరి చేరలేదు. ప్రస్తుతం నా దృష్టంతా వ్యవసాయరంగం అభివృద్ధిపైనే ఉంది. పెట్టుబడిదారులకు ఆసక్తి ఉంటే కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాం' అని చంద్రబాబు వివరించారు. 'నైపుణ్యగణన ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉపాధి అవకాశాలపై దృష్టిపెట్టి రాష్ట్రంలోని యువతకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. రాష్ట్రంలో ఆటోమొబైల్, హార్డ్‌వేర్ మాన్యుఫ్యాక్చరింగ్, ఫార్మా, అగ్రి ప్రాసెసింగ్‌లో అవకాశాలున్నాయి. భవిష్యత్తులో హైడ్రోజన్ ద్వారా విద్యుత్తు ఉత్పత్తి ప్రాజెక్టులు చేపడతాం' అన్నారు.

**ఈ ఏడాదే విశాఖలో సీఐఐ సదస్సు**

'విశాఖలో ఫిన్‌టెక్ హబ్‌ను ఏర్పాటుచేస్తే వైకాపా పాలనలో అది నామరూపాల్లేకుండా పోయింది. ఇప్పుడు లండన్, సింగపూర్ తరహాలో మరింత అద్భుతంగా విశాఖను ఫిన్‌టెక్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. కొత్త ఆలోచనలతో రాష్ట్రానికి వస్తే కలిసి పనిచేసేందుకు మేమంతా సిద్ధంగా ఉన్నాం. అందుకు మళ్లీ మనమంతా ఈ ఏడాదే విశాఖలోనే కలుద్దాం. ఇక్కడే సీఐఐ సదస్సు పెట్టుకుందాం' అని చంద్రబాబు అన్నారు. అమరావతిలో నిర్మించాల్సిన సీఐఐ విశ్వవిద్యాలయం గత ప్రభుత్వ విధానాల కారణంగా ముంబయికి తరలిందని, విశ్వవిద్యాలయ కేంద్రాన్ని అమరావతిలో నిర్మించేందుకు తోడ్పాటు అందించాలని సీఐఐ ప్రతినిధులు చంద్రబాబును కోరగా రెండో విశ్వవిద్యాలయాన్ని అమరావతిలో ఏర్పాటుచేస్తే అవసరమైన స్థలం కేటాయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. 'మీ సంస్థల ప్రధాన కార్యాలయాలు అమరావతిలో ఏర్పాటుచేయండి. అందుకు భూములిచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది. విజ్ఞాన, ఆర్థిక, పబ్లిక్ పాలసీ క్రియేషన్ హబ్‌గా అమరావతి మారుతుంది' అని చంద్రబాబు పేర్కొన్నారు.

# జనాభా పెరుగుదల పై అవగాహన అవసరం

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**

**పుట్టపర్తి, జూలై 11,** : జనాభా పెరుగుదల పై అవగాహన అవసరమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు.రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఎంహెచ్ఓ డా .మంజువాణి పలువురు డాక్టర్లు నర్సింగ్ ఉద్యోగ సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న జనాభా తద్వారా ఎదుర్కొంటున్న సమస్యలను వివరించేందుకు అలాగే జనాభా నియంత్రణపై అవగాహన కలిగించేందుకు ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ జనాభా పెరుగుదల మరియు తగ్గుదలపై పూర్తిగా అవగాహన చైతన్యం కలిగించడానికి 1989లో ఐక్యరాజ్యసమితి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మంత్రి పేర్కొన్నారు. ప్రపంచ జనాభాలో సుమారు 40% భారతదేశం చైనా లాంటి దేశాల్లోనే ఉన్నారని తెలిపారు. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం 2024 చివరి వరకు భారత్, చైనా జనాభా సుమారు 1.44 బిలియన్లుగా ఉంటుందని గణాంకల ద్వారా తెలియ వస్తున్నట్లు మంత్రి తెలిపారు. పర్యావరణ నిపుణులు కూడా జనాభా ప్రకారం పెరుగుదలను తగ్గించుకుంటే ప్రకృతి ఆ పనిని సమూలంగా చేపడుతుందని సూచించినట్లు తెలుస్తోందని అన్నారు. కనుక జనాభా నియంత్రణ మనందరి కర్తవమని జనాభా పెరుగుదల వల్ల కలిగే నష్టాలు ఆర్థికంగా కృంగిపోవడం నిరక్షరాస్యత అవసరాలు తీరకపోవడం భూమిపై స్థలం సరి పోవకపోవడం లాంటి అనేక సమస్యలను ఆయా ప్రభుత్వాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జనాభా నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకునేలా ప్రోత్సాహక కార్యక్రమాలకు ప్రజలు కూడా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు ఆరోగ్యమే ప్రధానంగా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే డయేరియా, మలేరియా, డెంగు చికెన్ గునియా వంటి ప్రమాదకరమైన రోగాల బారిన పడకుండా ఉండవచ్చునని మంత్రి సూచించారు. వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కుటుంబ ఆరోగ్య సంక్షేమానికి సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైద్య రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అనంతరం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వైద్యం ఆరోగ్యం అంశంలో క్షేత్రస్థాయి నుంచి ప్రతి ఒక్కరికి ప్రయోజనం కల్పించే విధంగా ప్రణాళిక బద్ధంగా కార్యాచరణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ జనాభా రోజు రోజుకు పెరిగిపోతూనే ఉన్నదని అన్ని దేశాలు బట్టి చూస్తే భారతదేశ జనాభా సుమారు 800 కోట్ల పైగానే ఉన్నట్లు గణాంకాలు



చెబుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. మన భారతదేశం జనాభా పరంగా రెండో స్థానంలో ఉందని 50 నాటికి జనాభా సంఖ్య తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నట్లు తెలియ వచ్చిందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ సి.హెచ్. చేతన్ మాట్లాడుతూ జనాభా నియంత్రణ విషయంలో ప్రజల్లో చైతన్యం కలిగించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు రూపొందించినట్లు తెలిపారు. ముఖ్యంగా జనాభాను తగ్గించాలంటే విద్య, వైద్యం తదితర రంగాల్లో ఉన్న వెనుకబాటుతనాన్ని పాలద్రోల వలసిన అవసరం ఉందన్నారు. జనాభా పెరుగుదల వల్ల దేశంలో పేదరికం, నిరుద్యోగం , ఆకలి తదితర సమస్యల తో పాటు జనాభా పెరుగుదల వలన దేశ అభివృద్ధికి కూడా ఆటంకాలు ఏర్పడే అవకాశం లేకపోలేదు అన్నారు. జనాభా నియంత్రణలో భాగంగా జరిగే ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా ప్రజలు చైతన్యవంతులు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం తల్లి మరియు బిడ్డ శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్భాధారణ మరియు బిడ్డ కు మధ్య%శీ%తరం, అభివృద్ధి చెందిన భారతదేశానికి కొత్త గుర్తింపు కుటుంబ ప్రణాళిక అనేది ప్రతి దంపతులకు గర్వకారణం అనే అంశాలపై ప్ల కార్డ్ లు చేత పట్టి కలెక్టరేట్ నుండి గణేష్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.సెల్వియ సాల్మన్, జిల్లా అంధత్వ నివారణ శాఖ అధికారి డా. అనురాధ, డి ఎల్ డి ఓ డా. తిప్పయ్య, డి ఐ ఓ డా. నాగేంద్ర నాయక్, డి పి ఎం ఓ డా. కె సి కె నాయక్, డిపిహెచ్ఓ వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సర్వర్ డౌన్.. రిజిస్ట్రేషన్లు బంద్

:సర్వర్ డౌన్ కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల సేవలు నిలిచిపోయాయి. ఇండ్లు, ప్లాట్ల క్రయ విక్రయాల కోసం స్లాట్ బుక్ చేసుకున్న వారు ఉద యం నుంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద గంటల తరబడి వేచి చూస్తున్నారు. సాంకేతిక సమస్య ఏర్పడిందని అధికారులు చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 140 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం నుంచి క్రయ విక్రయదారులు పడిగాపులు కాస్తున్నారు. ప్రతిరోజూ రాష్ట్రవ్యాప్తంగా ఐదు వేల నుంచి ఏడు వేల రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. వీటి ద్వారా నిత్యం 60 నుంచి 70 కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుంది. రిజి స్ట్రేషన్ల కోసం వచ్చిన వాళ్లలో సీనియర్ సిటిజన్లు, పిల్లా పాపలతో వచ్చిన మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. చాలా రోజుల తర్వాత ఈ తరహా సాంకేతిక సమ స్య ఏర్పడటం గమనార్హం. దానిని పునరుద్ధరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# రైతుల అభిప్రాయాల్ని తీసుకుంటున్నం

పంట పెట్టుబడి ఎలా అందించాలనే దానిపై రైతుల అభిప్రాయాల్ని తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఇవాళ రైతు భరోసా ఆదిలాబాద్? పట్టణంలో నిర్వహించిన రైతు భరోసా సదస్సులో మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మాట్లాడారు. రైతు భరోసా విధివిధానాలపై అందరితో చర్చించి అభిప్రాయాలు తీసుకోవాలనే సదుద్దేశంతో తాము ఉన్నామన్నారు. మాకు మేమే ఏదో నిర్ణయం తీసుకోవడం లేదన్నారు. రైతుల అభిప్రాయాన్ని తీసుకొని నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. రైతుకి న్యాయ బద్దంగా, ధర్మంగా సహాయం అందే విధంగా చర్యలు
తీసుకుంటామని ఆయన తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాతో తనకు అవినాభావ సంబంధం ఉందని ఆయన అన్నారు. ప్రజా పాలన తీసుకు రావడం కోసం నెల రోజుల పాటు ఉమ్మడి జిల్లాలో పాద యాత్ర చేసినట్లు తెలిపారు. ఇక్కడి ప్రజల సమస్యలు తనకు తెలుసని, అయినా అందరి అభిప్రాయం తీసుకుంటామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.
పట్టాలు లేనోళ్ల సూచనలూ తీసుకుంటం : మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
పట్టాలు లేని వారు, ఇతరుల సూచనలు కూడా తీసుకుని రైతు భరోసా విధివిధానాలు తయారు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం తరహాలో నాలుగు గోడ ల మధ్యనే నిర్ణయాలను తాము తీసుకోబోమన్నారు. ప్రతి పైసా పేద వారికి అందాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమననారు. కొండలు, గుట్టలు, ఫార్మ్ హౌస్ లు ఉన్న వారికి రైతు భరోసా ఇవ్వాళ లేదా అనేది మీరే చెప్పాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో భూమికి సరైన పత్రాలు కూడా లేవన్నారు. అసెంబ్లీ లో సైతం అందరి అభిప్రాయం తీసుకోని నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

# ఈ నెల 24 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

:తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈనెల 24 నుంచి జరగనున్నాయి. ఈమేరకు ప్రభుత్వం నిర్ణయించింది. సమావేశాల నిర్వహణకు సంబంధించి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఈరోజు అసెంబ్లీలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, రామచంద్ర నాయక్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్ తో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# రాష్ట్ర ప్రభుత్వ వాటా 10%కు తగ్గించేలా కేంద్రాన్ని కోరతాం

- మొదటి పేజీ తరువాయి

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. రూ.4,976 కోట్ల నిధులతో చేపట్టిన 7,213 కిలో మీటర్ల రహదారుల పనుల పురోగతిపై విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన ఏఐఐబీ ప్రతినిధులు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించి మాట్లాడారు. 'గత ప్రభుత్వ హయాంలో బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యంతో గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణ ప్రక్రియ కుంటుపడింది. ఏఐఐబీ ద్వారా చేపట్టిన రహదారుల నిర్మాణం, నిర్వహణ సక్రమంగా సాగే బాధ్యత తీసుకుంటాం. పనుల్లో పారదర్శకత, క్షేత్రస్థాయిలో పరిశీలన, వాటిపై సమీక్ష కోసం ప్రత్యేక పోర్టల్ అభివృద్ధి చేయాలి. ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించేందుకు పోర్టల్‌లో ప్రత్యేక కాలమ్ ఏర్పాటుచేయాలి' అని అధికారులను మంత్రి ఆదేశించారు. '2018-19లో మొదలైన ఏఐఐబీ ప్రాజెక్టు ద్వారా నెలకు రూ.200 కోట్లతో రహదారుల నిర్మాణం చేపడితే అద్భుతమైన పురోగతి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.75 కోట్ల మ్యాచింగ్ గ్రాంట్ సమకూరిస్తే బ్యాంకు మరో రూ.125 కోట్ల రుణం మంజూరుచేస్తుంది' అని ఏఐఐబీ ప్రతినిధులు ఫర్హాద్ అహ్మద్, అశోక్‌కుమార్.. మంత్రికి వివరించారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం చీఫ్ ఇంజినీర్ బాలూ నాయక్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# 7 కి.మీ.లు.. 6 స్టేషన్లతో ఎల్బీనగర్-హయత్‌నగర్ మెట్రో

- మొదటి పేజీ తరువాయి

చోట్ల ఫ్లైఓవర్ల నిర్మాణం జరుగుతున్న దృష్ట్యా మెట్రో స్టేషన్లు నిర్మించే ప్రాంతాలపై జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రహదారికి ఎటువైపు ఉన్నా మెట్రో స్టేషన్‌కు సులువుగా చేరుకునేందుకు వీలుగా వాటి స్థానాలను సర్దుబాటు చేస్తున్నారు. ఈ మేరకు సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) రూపకల్పనకు జాతీయ రహదారుల సంస్థతో కలిసి మెట్రోరైలు అధికారులు తుదిరూపు ఇచ్చారు.

**70 కిలోమీటర్ల ప్రతిపాదన**

మెట్రోరైలు రెండోదశలో వేర్వేరు మార్గాల్లో 70 కి.మీ. నిర్మాణాన్ని ప్రతిపాదించారు. డీపీఆర్ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. ఇందులో ఎల్బీనగర్-హయత్‌నగర్ మార్గం ఒకటి. మియాపూర్ నుంచి ఎల్బీనగర్ వరకు ఉన్న కారిడార్-1కి పొడిగింపు ఇది.

ఈ మార్గంలో చింతల్‌కుంట వద్ద ఒక స్టేషన్ రానుంది. ఎల్బీనగర్ నుంచి చింతల్‌కుంట వరకు సెంట్రల్ మీడియన్‌లోనే (మధ్యలోనే) మెట్రోరైలు మార్గం ఉంటుంది. మిగతా 5 స్టేషన్లు ఎక్కడెక్కడ అనే వివరాలపై స్పష్టత రావాల్సి ఉంది.

చింతల్‌కుంట నుంచి హయత్‌నగర్ మధ్య జాతీయ రహదారుల సంస్థ ఫ్లైఓవర్లు నిర్మిస్తోంది. ఈ కారణంగా ఎడమవైపు సర్వీస్ రోడ్డులో మెట్రోరైలు మార్గం రానుందని మెట్రో అధికారులు తెలిపారు.

హయత్‌నగర్ నుంచి నిత్యం ఎంతోమంది నగరంలోని వేర్వేరు ప్రాంతాలు, ఐటీ కారిడార్‌కు రాకపోకలు సాగిస్తుంటారు. రహదారిపై రద్దీ దృష్ట్యా గంటల తరబడి ట్రాఫిక్‌లోనే గడపాల్సి వస్తోంది. మెట్రో రాకతో ప్రయాణం సులభతరం కానుంది. ఐటీ కారిడార్ వరకు అనుసంధానం ఏర్పడనుంది.

# 40 టన్నుల టైర్ మౌంటెడ్ రఫ్ టెర్రైయిన్ భారీ క్రేన్ ను ప్రారంభించిన జనరల్ మేనేజర్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 11,**ట్రాక్టర్స్ ఇండియా లిమిటెడ్ ( టి ఐ ఎల్ ) కంపెనీకి చెందిన 40 టన్నుల కెపాసిటీ గల అత్యాధునిక టైర్ మౌంటెడ్ రఫ్ టెర్రైయిన్ భారీ క్రేన్ ను 1.44 కోట్లకు సింగరేణి యాజమాన్యం కొనుగోలు చేసి మణుగూరు ఏరియా పి కే ఓ సీ -2 కి కేటయించగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ గురువారం డంపర్ సెక్షన్ నందు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ.... మణుగూరు ఏరియా అవసరాన్ని గుర్తించి యాజామాన్యం భారీ క్రేన్ ను కేంటాయించడం మనకు వృత్తి పరంగా అదనపు శక్తి చేకూరినట్టు అయింది. దాన్ని జాగరత్తగా వాడుకుంటూ క్రేన్ నిర్ణీత జీవిత కాలాన్ని మించి వినియోగించు కోనేలా నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాల్సిన భాధ్యత మనందరి పైన ఉంది. ఎలాగైతే ఐదు వేళ్ళు కలుస్తేనే చేతికి గట్టి పట్టు దొరుకుతుందో అలాగే కార్మిక శ్రమశక్తి, అధికారుల మేధాశక్తి మరియు యాంత్రిక శక్తి కలిస్తేనే లక్ష్య సాధన సులువవుతుంది. ఇదో గొలుసు కట్టు ప్రక్రియ. కాబట్టి ఎవరి వల్ల ఎక్కడ లోపం జరిగిన దాని ప్రభావం ఉత్పత్తి లక్ష్యాని దెబ్బ తీస్తుంది. కాబట్టి సంబంధిత యంత్రాల వినియోగంలో అధికారుల పర్యవేక్షణ అనునిత్యం కొనసాగాలి. అలాగే ఇలాంటి భారీ యంత్రాలు నడిపేందుకు సీనియర్స్ కె తొలి ప్రాధాన్యత ఇస్తారు కాబట్టి వారు తమ అనుభవాన్ని వృత్తి నైపుణ్యతను జోడించి ఎలాంటి ప్రమాదాలకు అవకాశం ఇవ్వకుండ పూర్తి రక్షణ చర్యలు చేబట్టిన పీదపే జాగ్రత్తగా



యంత్రాలను నడుపుకోవాలి. అవి నడిచేటప్పుడు శబ్దంలో వచ్చే తేడాను బట్టి లోపాన్ని పసిగట్టి సత్వర ముందస్తు మరమ్మత్తులతో, సకాల మెయిన్ టెనెన్స్ తో క్రేన్ ను ప్రతి రోజు పూర్తి పని గంటలు నిరాటంకంగా వినియోగించుకొనేలా ఎల్లపుడూ కండిషన్లో వుంచుకోవాలి. చేసే వృత్తికి పూర్తి న్యాయం చేస్తూ అత్యుత్తమ పని తీరుతో యాజమాన్యం ద్వారా ప్రతిభకు తగ్గ పురస్కారం అందుకోవాలని జిఎం సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎ ఎస్ ఓ వెంకటరమణ, ప్రాజెక్ట్ అధికారి ఎంఎన్ ఓసి శ్రీనివాస చారి, డిజిఎం(ఐఈ) కే వెంకట్ రావు, డిజిఎం (కేసిహెచ్పి) మధన్ నాయక్, ప్రాజెక్ట్ మేనేజర్ రాంబాబు, ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్, ఐఎన్టియూసి నాయకులు గట్టయ్య, సిఎంఓఏఐ బ్రాంచ్ అధ్యక్షులు కె. కృష్ణమూర్తి, మేనేజర్ పికేఓసి- 2 సురేశ్ , ఎస్ఈ (ఈ, ఎం) డి. శ్రీనివాస్ , రాజ శేఖర్, సతీశ్ , డివై. ఎస్ఈ (ఐఈ) శ్రీనివాస్, ఇతర అధికారులు, పీట్ సెక్రెటరీ. సుపెర్వైజర్లు మరియు ఓసి-2 డంపర్ సెక్షన్ ఉద్యోగులు పాల్గొన్నారు

## అపోలో ఫార్మసీ మెడికల్ నీ ప్రారంభించిన భోగాల శ్రీనివాస్ రెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూలై 11,**అపోలో ఫార్మసీని భద్రాచలం ఐటీడీఏ రోడ్డు లో నూతనంగా ప్రారంభించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేశారు.

శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అపోలో ఫార్మసీ మంచి నాణ్యతతో కూడుకున్న ఫార్మాసిటికల్ మెడిసిన్స్ ని ప్రజలకి ఇవ్వడంలో అనేక సంవత్సరాల తరబడి పనిచేస్తుంది ,ఈ అపోలో ఫార్మసీ శాంతినగర్ కాలనీ, వెంకటేశ్వరావు కాలనీ, సీతారామ నగర్ కాలనీ, జగదీష్ కాలనీ, అశోక్ నగర్ కాలనీ, భగవాన్ దాస్ కాలనీ మరియు భద్రాచలం వాసుల కాకుండా దూరపురాంత వాసులు కూడా అతి చెరువులో అందుబాటులో ఉంటుంది ఉపయోగించుకోవడానికి అనువుగా ఉంటుంది అన్నారు, అపోలో ఫార్మసిటి ప్రారంభించిన వారిలో, తాండ్ర నరసింహారావు, మాజీ మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్, అపోలో ఫార్మసీస్ లిమిటెడ్ డి జి ఎం, వెంకటేశ్వర్ రావు సార్. సీనియర్ మేనేజర్, రామ కుమార్ సార్. మేనేజర్, రవీంద్రారెడ్డి. మరియు స్టాప్ తదితరులు ఉన్నారు

## సీతారామ ప్రాజెక్టు నీళ్లు మావి మాకే కావాలి.

- సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి జిల్లాకు చెందినవి అవి పక్క జిల్లాలకు మళ్లించడం సరికాదు.
- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 11,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం కుమ్మరిగూడెం దగ్గర మొదలైన సీతారామ ప్రాజెక్టు నీళ్లు మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏ ఒక్క మండలా నికి ఇవ్వకుండా పక్క జిల్లాకు తరలించడంలో ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రుల పనితీరని అర్థమవుతుందని సిపిఐ ఎంఎల్ న్యూడేమోక్రసీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ నాయకురాలు బొర్ర సమ్మక్క, ప్రగశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు ఇర్ప సమ్మక్క పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీలు ఇచ్చిన పిలుపులో గురువారం చర్ల కడివేరు గ్రామంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఆంధ్ర పాలకుల మొత్తం గోదావరి నీళ్లు తరలిస్తుంటే నీళ్లు నిధులు నియామకాల పేరుతో జరిగిన తెలంగాణ ఉద్యమం తో సాధించుకున్న ఈ తెలంగాణ ప్రభుత్వం కూడా సీతారామ ప్రాజెక్టులో అన్యాయం చేస్తే కొట్లాడి సాధించుకున్న సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఈరోజు ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులు తుమ్మల నాగేశ్వరావు బట్టి విక్రమార్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఒక్క ఎకరాకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఇవ్వకుండా పక్క జిల్లాకు తరలించడంలో అంతర్యమేమిటో చెప్పాలని వారు అన్నారు. ఈ జిల్లాలో జిల్లాలో పాత డిజైన్లు మార్చి కొత్త డిజైన్ తీసుకువచ్చి భద్రాద్రి కొత్తగూడెం కి తీవ్ర అన్యాయం చేస్తున్నారని వారన్నారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల హక్కుని సామాజిక సూత్రాలను కూడా మరిచిపోయి చట్టబద్ధత హక్కుల ను కూడా మరిచిపోయి ఈ ముగ్గురు మంత్రులు నీళ్లను పక్క జిల్లాల తరలించడం అంటే ఇక్కడ ఏజెన్సీ ప్రజలపై వీళ్ళకి ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని వారు అన్నారు. తక్షణమే గోదావరి నీళ్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్త పాటు ఏజెన్సీ ప్రాంతాలకు అందించాలని ఏజెన్సీలో ఉన్న భూములను సస్యశ్యామలం చేయాలని ఇక్కడున్నటు వంటి ప్రజల్ని రైతుల్ని ఆదుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని వారు అన్నారు. అలాగే టేకులపల్లి లో రోళ్ళపాడు రిజర్వాయర్ కడితే ఈ జిల్లా తో పాటు పక్క జిల్లాలకు కూడా ఉపయోగం జరుగుతుందని ఆ క్రమంలో రోళ్ళపాడు రిజర్వాయర్ని నిర్మించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరి భవాని, రవణ జాన్సీ సీతక్క రాజమ్మ శ్రీదేవి ఆదిలక్ష్మి సత్తమ్మ మంగక్క గంగమ్మ తులసి ముత్యాలక్క తదితరులు పాల్గొన్నారు

## గొల్ల సిద్ధమ్మ కుటుంబాన్ని పరామర్శించిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**చేగుంట జులై 11 సీకే న్యూస్ రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ )**చేగుంట మండల పట్టణానికి చెందిన రామాంజనేయులు తల్లి మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించిన వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మరణించిన వ్యక్తి ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి , ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ సీనియర్ నాయకులు విజయ పాల్ రెడ్డి ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్ యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ దుబ్బాక యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పసుపు కార్డు, ఎరుపు కార్డు ఉత్తర్వులు రద్దు చేయాలి.

అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏరియా జిఎం దుర్గం రామచందర్ కి వినతి పత్రం అందజేత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 11,**సింగరేణి యాజమాన్యం ఇటీవల జారీ చేసిన నిరంకుశమైన పసుపు కార్డు, ఎరుపు కార్డు ఉత్తర్వులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరు ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఏరియా జిఎం దుర్గం రామచందర్. కి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికుల క్రమ శిక్షణా చర్యలకు సంబంధించి ఇటీవల సింగరేణి యాజమాన్యం జారీ చేసిన పసుపు కార్డు,రెడ్ కార్డు ఉత్తర్వులు నిరంకుశమైనవని ఈ సర్క్యులర్ అమలు తో కార్మికులు విధి నిర్వహణలో తీవ్ర భయ బ్రాంతులకు గురవుతున్నారన్నారు, వెంటనే పసుపు కార్డు, ఎరుపు కార్డులను రద్దు చేయాలని మణుగూరు ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాలుగా డిమాండ్ చేస్తున్నామన్నారు,గనులలో లేదా పని ప్రదేశాలలో ప్రమాదాలు జరిగితే కేవలం కార్మికుల్ని మాత్రమే పూర్తి బాధ్యుల్ని చేసే అప్రకటిత నిర్బంధం ప్రయోగించి చార్జ్ షీట్లు, మెమొలు, సస్పెండెడ్ పెండింగ్ ఎంక్వయిరీ , షోకాస్ నోటీసులు ఇవ్వడంతో పాటు కార్మికుల్ని మానసికంగా వేధించే ఈ సర్క్యులర్ రద్దు చేసేందుకు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు,ఉత్పత్తి లక్ష్య సాధనతో పాటు పూర్తిస్థాయి రక్షణ చర్యలపై కూడా యాజమాన్యం దృష్టి పెట్టాలి అప్పుడు మాత్రమే ప్రమాదాలు నివారించబడతాయని వారు అభిప్రాయపడ్డారు, ఏ తరహా నేరస్తుడో పలకపై అక్షరాలు దిద్ది దోషి మెడలో వేలాడదీసిన నాటి బ్రిటిష్ బానిస సామ్రాజ్యపు కఠిన నిబంధనలు ప్రజాస్వామిక దేశంలో సరికాదని ఈ విధానం కార్మికుల పట్ల యాజమాన్యం వ్యవహరించే అమర్యాద చర్యగా వారు అభివర్ణించారు,వెంటనే సంబంధిత సర్క్యులర్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు,లేనియెడల రాజకీయాలక తీతంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు తప్పవని కూడా వారు హెచ్చరించారు, అదేవిధంగా ప్రైవేటు కన్వీనెన్స్ వాహన డ్రైవర్లకు సంబంధించి నాలుగు నెలలుగా వాహన యజమానులు జీతాలు చెల్లించడం లేదని సమస్యను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా కూడా సమస్య పరిష్కారం కాకపోవటం బాధాకరమన్నారు, ప్రైవేటు వాహన డ్రైవర్లు నిత్యవసర వస్తువుల కొనుగోలుకు కూడా ఇబ్బంది పడుతున్నారన్నారు, ఇక పిల్లల పాఠశాల ఫీజులు ఎలా చెల్లిస్తారని వారు ప్రశ్నించారు, ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు, అలాగే ఏరియా హాస్పిటల్ లో వైద్యుల పోస్టులు భర్తీ చేయాలని మెరుగైన వైద్య సేవలు అందించాలని, పివి కాలనీలో దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వై రాంగోపాల్, మేకల ఈశ్వర్, ప్రవీణ్ బాబు, ఐ ఎన్ టి యు సి నాయకులు నాయకులు సిల్వేరు గట్టయ్య, సిఐటియు నాయకులు ఎం సుమన్,హెచ్ఎంఎస్ నాయకురాలు కొడిపల్లి శ్రీలత, బి ఎం ఎస్ నాయకులు భూక్యా కిషన్,ఐ ఎఫ్ టి యు నాయకులు యస్ డి నా సర్ పాషా, ఏ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల, ఆశ్రమ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి.

- డి ఈ డీ కి వినతి పత్రం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 11,**ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పి డి ఎస్ యు ) ఆధ్వర్యంలో వసతి గృహాల మరియు ఆశ్రమం పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గిరిజన సంక్షేమ శాఖ డిడి కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి జె గణేష్ మాట్లాడుతూ

గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో గల ఇల్లందు గిరిజన బాలుర వసతి గృహము గత రెండు సంవత్సరాల క్రితం ఆశ్రమ హైస్కూల్ గా మార్చినారు. ఈ వసతి గృహం నందు ఎన్నో సంవత్సరాల క్రితం కట్టిన పాత గదులు ఇప్పుడు వాటి పై కప్పు రేకులతో ఉన్నాయి. సరిపడ గదులు, భోజనం చేసేందుకు డైనింగ్ హాలు లేదు. అదేవిధంగా గిరిజన బాలికల పోస్ట్ మెట్రిక్ వసతి గృహం నందు మరుగు దొడ్లకు అడ్డుగా నిర్మించిన గోడ కూలి సంవత్సరం కావస్తున్నది. ఇట్టి విషయం గతంలో ఇల్లందు కు వచ్చిన డిడి కి కూడా తెలియజేశాము. కానీ నేటికీ గోడను నిర్మించలేదు. దీని మూలాన కొత్తగూడెం ఇల్లందు ప్రధాన రహదారి మీదికి మరుగుదొడ్లు బహిరంగంగా కనిపిస్తున్నాయి బాలికల వసతి గృహం కావున విద్యార్థినిలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. అదే విధంగా హాస్టల్ ప్రహరీ ఎత్తును పెంచాలి. పర్మినెంట్ వాచ్మెన్ నియమించాలి. బాలికల రెసిడెన్షియల్ పాఠశాల మరియు కాలేజీ నందు ఎన్నో ఏళ్లుగా నీటి సమస్య తీవ్రంగా ఉన్నది. నీటి సమస్య వలన విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా జిల్లాలోని వసతి గృహాల్లో పూర్తిస్థాయి సిబ్బందిని పర్మినెంట్ వంట మనుషులను వాచ్మెన్లను నియమించాలని కోరుతున్నాము

ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్. సిద్ధూ. తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ లో ఘనంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు.

**సి కె న్యూస్ ధర్మసాగర్ మండలం హనుమకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్ జులై 11:**స్థానిక ధర్మసాగర్ బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గుండ్రేడ్డి రాజేశ్వర్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో కేక్ కట్, చేసి పేద ప్రజలకు పండ్లు పంపిణి చేసి ధర్మసాగర్ లో ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరిపారు, ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ,మండల నాయకులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ గ్రామ సర్పంచులు, గ్రామాల గుండ్రేడ్డి యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోటు పుస్తకాలు, కంపాక్స్ బాక్స్ ల వితరణ.

- సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**నాచారం, రాళ్ల బంజారా,తొట్టి పంపు ముకుందాపురం గ్రామాల పరిధిలో ప్రాథమిక పాఠశాలల్లో చదువుకుంటున్న 84 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, కంపాక్స్ బాక్స్ లను అందజేశారు. ఈ పాఠశాలలు మారుమూల గ్రామాలలో ఉండడం,ఈ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు పేదలు కావడంతో గురువారం సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ కొనకళ్ల సుధారాణి నోటు పుస్తకాలు, కంపాక్స్ బాక్స్ లు వితరణగా అందజేశారు.

ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలని, కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులను పనులకు పంపకుండా చదివించాలని వారి తల్లిదండ్రులకు సూచించారు. తమకు నోటు పుస్తకాలు, కంపాక్స్ బాక్స్ లు అందజేసిన సుధారాణికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విపత్కర పరిస్థితుల్లో ఆదుకున్న ఖాకీ.

- అడగగానే స్పందించి ఏ పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న భద్రాచలం పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ ఎస్ మధు ప్రసాద్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 11:**భద్రాచల పట్టణం అశోక్ నగర్ కాలనీకి చెందిన పది సంవత్సరాల వయసు గల బాబు క్రాంతి కిరణ్ తల సేమియా వ్యాధితో బాధపడుతూ నీరజ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. బాబుకి తల సేమియా ఉండటం వలన ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తాన్ని ఎక్కించుకోవాల్సిన పరిస్థితి. బాబుకి రక్త పరిమాణం తగ్గిపోయి రక్తం ఎక్కించాలని వైద్యులు సూచించారు. రక్తం కోసం గతం మూడు రోజుల నుండి వెతుకుతున్న కూడా దొరకక మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ను ఆశ్రయించగా వెంటనే స్పందించి ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ వెంటనే స్పందించి స్థానిక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు ఏ పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేసి బాబును ఆదుకున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ మాట్లాడుతూ ఈ బాబుకు 15 రోజులకు ఒకసారి రక్తాన్ని సమకూరుస్తున్న మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులను అభినందించారు. ఈ ఏజెన్సీలో తల సేమియా ,సికిల్ సెల్ ఎనిమియా వ్యాధితో బాధపడుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉందని కొన్నిసార్లు రక్తం అందక ఇబ్బంది పడుతున్నారని కావున యువత విద్యార్థులు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని సూచించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి పునర్జన్మ నిచ్చేది రక్తదానం మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల. మురళి సభ్యులు బూరం.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# సీతారామ ప్రాజెక్టు నీళ్లు జూలూరుపాడు మండలానికి అందించాలి

- అఖిలపక్ష నాయకుల డిమాండ్

సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హోతిరాం నాయక్:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం లో సీతారామ ప్రాజెక్టు నీళ్ళు జూలూరుపాడు మండలానికి అందించాలని అకిలలపక్ష నాయకులు డిమాండ్ చేశారు.
గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి భానో ధర్మ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ, తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటరీ ఉపాధ్యక్షులు అరం రామయ్య, సహకార సంఘం చైర్మన్ చీమలపాటి భిక్షం, సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు , సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్, సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు,బిఆర్ఎస్ నాయకులు ఎక్స్ ఎంపీపీ మూడు చిట్టిబాబు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వల్లోజు రమేష్, బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు తంబర్ల నరసరావు లు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సాగునీరు అందించేందుకు సుమారు 8 వేల కోట్లతో సీతారామ ప్రాజెక్టును నిర్మించారని, అట్టి నీరును జిల్లా ప్రజలకు అందించకుండా ఖమ్మం జిల్లాకు అందించేందుకు వినోబా నగర్ గ్రామం నుంచి ఏన్కూరుకు లింకు కెనాల్ నిర్మాణాన్ని చేపట్టారని ఇది ఈ జిల్లా ప్రజలకు జూలూరుపాడు మండల ప్రజలకు తీరని అన్యాయాన్ని నష్టాన్ని కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబించడం మూలంగా జిల్లాను సస్యశ్యామలం చేయవలసిన సీతారామ ప్రాజెక్టు ప్రయోజనం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.



గతంలో రోళ్లపాడు వద్ద కేసీఆర్ శంకుస్థాపన చేసిన పాత డిజైన్ ప్రకారం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఖమ్మం జిల్లా నుండి మంత్రులుగా ఉన్న ముగ్గురు వారి జిల్లాకు వారి ప్రాంతానికి నీరు తీసుకెళ్లేందుకు చేస్తున్న ప్రయత్నం సరైనది కాదని ఇది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగాన్ని నట్టేట ముంచే చర్య అని అభివర్ణించారు.
సుమారు 100 కోట్లతో సాగర్ కెనాల్కు వైరా చెరువుని నింపేందుకు చేస్తున్న ప్రాజెక్టు పనులను తక్షణమే నిలుపుదల చేసి, ఆ నిధులను జూలూరుపాడు మండలానికి మళ్లించి డిస్ట్రిబ్యూషన్ పిల్ల కాలువ ద్వారా నిరందిస్తే జూలూరుపాడు సుజాతనగర్ చంద్రుగొండ మండలాల్లో రైతాంగానికి పంట పండించుకునేందుకు అనువుగా ఉంటుందని అన్నారు. తక్షణమే ప్రభుత్వ పెద్దలు ఆలోచించి జూలూరుపాడు మండలానికి నీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సాగునీరును జూలూరుపాడు మండలానికి అందించేందుకు వివిధ రూపాల్లో ఆందోళన చేయనట్టు వారు తెలిపారు.
ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సొసైటీ డైరెక్టర్ తిరువెంగళరాజు,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యాస రోశయ్య, తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు లకావత్ శ్రీనివాస్, ఏఐపీకేఎంఎస్ డివిజన్ అధ్యక్షురాలు కంగాల వెంకటమ్మ,ఏఐపీకేఎస్ మండల్ నాయకులు తోటకూరి నరేష్, రైతులు ముల్లపాటి సత్యనారాయణ రాజు వెంకటేశ్వర్లు, శీను, వీరభద్రం, జవహర్లాల్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 19 న.నిరుపేదలకు ఇండ్ల స్థలాల కోసం,పక్కా ఇల్లు నిర్మించుటకై,జిల్లావ్యాప్తంగా తాసిల్దార్ కార్యాలయంల ముందు ధర్నాలు.

- సిపిఐ.జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి.



సీకే న్యూస్ ధర్మసాగర్ మండలం హన్మకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్ జూలై 11:నగరంలతోపాటు మండలాలలో గత రెండు సంవత్సరాల నుండి ఇళ్ల స్థలాలు కావాలని పక్కా ఇల్లు నిర్మించాలని ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న వారికి పట్టాలి ఇచ్చి వారిని ఆదుకోవాలని. సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి. రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత,టిఆర్ఎస్.ప్రభుత్వం. ఇళ్ల స్థలాలు లేని వారికి నిరుపేదలకు బడుగు బలహీన వర్గాలకు ఇళ్లస్థలాలతోపాటు పక్కా ఇల్లు నియమిస్తామని చెప్పి అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందడంతో, గత రెండు సంవత్సరాల క్రితం వరంగల్ నగరంలో హనుమకొండ కాజీపేట ధర్మసాగర్ , హసన్పర్తి, దామర పరకాల ఎలుకతూర్తి, భీమదేవరపల్లి, శాయంపేట కేంద్రాలు వేలాదిమంది గుడిసెలు వేసుకుని, భూ పోరాటాలు నడుస్తా ఉన్నాయి. అనేకమార్లు స్థానిక అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయం. రాష్ట్ర ప్రభుత్వానికి నిరంతరం దరఖాస్తులు పెట్టుకున్న కూడా నిర్లక్ష్యంతో పేదవారికి ఉండేందుకు ఇళ్ల స్థలం పక్కా ఇల్లు నిర్మించే వరకు భూ పోరాటాలు కొనసాగుతాయని ఈనెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వేలాది మంది నిరుపేదలతో భారీ ధర్నా కార్యక్రమం సిపిఐ జిల్లా కార్యదర్శి. కర్రే బిక్షపతి తెలిపారు
కేంద్రంలో అధికారం లోకి.వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం బొగ్గు గనులు వేలం వేస్తామని మంత్రి కిషన్ రెడ్డి సింగరేణి సంస్థ లో వేలాదిమంది ద్వారా జీవనం కొనసాగిస్తున్నారని లబ్ధి పొందుతున్నారని దాన్ని గమనించాలని పెట్టుబడుదారులకు కార్పొరేషన్ ఈ బొగ్గు గనులు వేలం ఆపి సింగరేణి సంస్థకు కట్ట పెట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్ చేశారు
నీట్ పరీక్షలో అవకతవకలతో లక్షలాది మంది విద్యార్థులు దేశవ్యాప్తంగా తమ భవిష్యత్తును ఇబ్బంది పెడుతున్నారని పాల్పడ్డ వారి కఠిన చర్యలు తీసుకొని ఏ రాష్ట్రం కా రాష్ట్రం నీటి పరీక్షను ఎంసెట్ పరీక్షలు లాగా స్వతంత్రతోకొనసాగాలని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి.కోరారు
ధర్మ సార్.మండల కేంద్రంలో సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం. రామగిరి అంకుష్ అధ్యక్షతనది. సమావేశంలో పాల్గొన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్. జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగేలా బిక్షపతి ,కర్రె లక్ష్మణ్. బొట్టు మల్లయ్య, కొట్టపాక రవి, మాలోత్ శంకర్ నాయక్, మండల కార్యదర్శి కొట్టే వెంకటేష్, చిలుక బాబు, గోకల రాజయ్య. రత్నం. దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ బొటానికల్ గార్డెన్స్ లో కార్పొరేషన్ చైర్మన్ గా పొదెం బాధ్యతలు.

- వేడుకకు హాజరు కానున్న పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.
- భారీ ఎత్తున హైదరాబాద్ తరలిన కాంగ్రెస్ శ్రేణులు పొదెం అభిమానులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 11,అందరూ ఊహించిన విధంగానే సీనియర్ కాంగ్రెస్ నేత, కరుడు గట్టిన కాంగ్రెస్ వాది పొదెం వీరయ్యకి తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ పదవి దక్కిన విషయం విధితమే. కాగా శుక్రవారం 'పొదెం' అధికారికంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. హైదరాబాద్ కొండాపూర్ బొటానికల్ గార్డెన్స్ లో పొదెం పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు.
ఈ వేడుకకు పలువురు తెలంగాణ రాష్ట్ర మంత్రులతో పాటు, రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, వివిధ ప్రజాప్రతినిధులతో పాటు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ వేడుకకు హాజరుకానున్నారు. అంతేకాకుండా పొదెం అభిమానులు వివిధ రకాల వాహనాల్లో పెద్ద ఎత్తున హైదరాబాద్ తరలి వెళ్లారు.
శుక్రవారం పొదెం వీరయ్య పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు. భద్రాచలం రామాలయం అర్చకులు ఈ వేడుకలో ప్రత్యేక పూజలు జరిపి ఆశీర్వచనాలు అందజేయనున్నారు.
పొదెం పదవి ప్రమాణ స్వీకార వేడుకకు రాష్ట్ర నలుమూల నుంచి అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొదెం అభిమానులు హాజరవుతున్న నేపథ్యంలో అందుకు తగ్గ ఏర్పాట్లను చేశారు.
సర్వత్ర ఆనందోత్సవాలు :
భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు కాంగ్రెసు లో ఆది నుంచి మంచి పట్టు ఉంది. మూడుసార్లు ఎమ్మెల్యేగా పని చేశారు. ఏఐసీసీ మెంబర్ గా, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులుగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా తనదైన శైలిలో పాత్ర పోషిస్తున్నారు. కాంగ్రెస్ అభివృద్ధికి విశేష కృషి సల్పారు. ఈసారి భద్రాచలం ఎమ్మెల్యేగా గెలుపొందే అవకాశం ఉన్నప్పటికీ ఆఖరి క్షణంలో గెలుపు తారు మారయింది. ఎమ్మెల్యే గిరి లేనప్పటికీ..ఎన్నికల అనంతరం కూడా పార్టీ శ్రేణులను అంటిపెట్టుకొని పొదెం కదం తొక్కారు. ఆది నుంచి కాంగ్రెస్ ను అంటిపెట్టుకొని, ఎంతమంది మూడు రంగుల జెండాను వీడినా...తాను మాత్రం పార్టీని విడవక, ఆఫర్లను సైతం వదిలి కాంగ్రెస్ కు ప్రాణం పోసిన నేతల్లో పొదెం ఒకరు ఉండటం గమనార్హం. అందుకే వీరయ్య అంటే... విలువల గల్లోడని మంచి పేరుంది. కాంగ్రెస్ అధిష్టానం వీరయ్యకు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వటం పట్ల సర్వత్ర ఆనందం వ్యక్తం అవుతోంది. భవిష్యత్తులో మరిన్ని పదవులు వీరయ్యనే వరించనున్నాయని స్థానిక కాంగ్రెస్ నేతల్లో ఆత్మవిశ్వాసం రెట్టింపు అయింది. అందుకే వీరయ్య పదవి బాధ్యతల స్వీకరణ వేడుకకు భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు హైదరాబాదుకు తరలి వెళ్లాయి. కార్పొరేషన్ చైర్మన్ హోదాలో... భద్రాచలంలో వీరయ్య గారు అడుగుపెట్టే వేళ కూడా...పార్టీ శ్రేణులను పెద్ద ఎత్తున సమాయత్త పరిచి భద్రాచలంలో భారీ బహిరంగ సభ ఏర్పాటుకు కూడా సమాలోచనలు జరుగుతున్నాయి. ఏదేమైనా వీరయ్య కి కార్పొరేషన్ చైర్మన్ పదవితో... భద్రాచలం కాంగ్రెస్ కు ఊపు వచ్చింది

## పోలీస్ డిజీకి ఎస్పీఎఫ్ కమాండెంట్ అభినందనలు.

అభినందిస్తున్న త్రినాథ్.

సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్. డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన హెూంసెక్రటరీ జితేందర్ ను స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర కమాండెంట్ నరుకుళ్ల త్రినాథ్ గురువారం అభినందించారు.సత్తుపల్లి సరిహద్దు ప్రాంతం దమ్మపేట మండలం, నాచారంకు చెందిన త్రినాథ్ పదోన్నతి పై ఇటీవల కమాండెంట్ బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన గవర్నర్ ఓఎస్డి జమలాపురం భవానీ శంకర్ అధ్యక్షతన గ్రామస్తులు ఆయన్ను ఘనంగా సన్మానించిన విషయం తెలిసిందే . ఈ నేపథ్యంలో ఇప్పటివరకు హెూం సెక్రటరీగా విధులు నిర్వర్తించిన జితేందర్ పదోన్నతిపై డీజీపి కావటం గురువారం త్రినాథ్ ఆయన్ను కలసి అభినందించటం పట్ల



అటు పోలీస్ ఇటు ఎస్పీఎఫ్ సిబ్బందిలో ఆనందం వెల్లి విరిసింది.

## హక్కుల సాధనకు వేలాదిగా తరలి రండి.

- రేపు జూలై 12న ఛలో కలెక్టరేట్.
- బకాయిలు చెల్లించకపోతే మంత్రుల ఇండ్లు ముట్టడిస్తాం.
- పాలకులు ఉద్దేశపూర్వకంగానే రీయింబర్స్మెంట్ పథకాన్ని నీరు గారుస్తున్నారు.
- విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే మూల్యం చెల్లించాల్సి ఉంటుంది.
- యస్. భూపేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు,.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 11,భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, కోరుతూ రేపు వేలాది మంది విద్యార్థులతో ఛలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యస్ , భూపేందర్ పత్రికా ప్రకటన తెలియజేశారు. కెఎస్ఎం ఇంజనీరింగ్ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు వేలాది మంది విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫీజు రీయింబర్స్మెంట్ సమస్య పరిష్కరించపోతే ఎమ్మెల్యే, మంత్రుల ఇండ్లు, క్యాంప్ ఆఫీసులు ముట్టడిస్తామని, జిల్లాలో తిరగనివ్వబోమని, అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. ట్యూషన్ ఫీజులు రాలేదని విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా రన్నారు. ట్యూషన్ ఫీజులు చెల్లించలేక, పై చదువుల కు వెళ్ళలేక పేద విద్యార్థులు పదుల సంఖ్యలో ప్రాణాలొదిలారనీ ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనని అన్నారు. ప్రజా పాలన అంటే విద్యార్థుల ప్రాణాలు తీయడమా అని ప్రశ్నించారు. రేపటి ఛలో కలెక్టరేట్ కు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని కోరారు. బడ్జెట్ ప్రైవేటు కళాశాలలు మూతపడే పరిస్థితి ఏర్పడిందనీ, కళాశాలలు నిర్వహించ లేక అధ్యాపకుల వేతనాలు చెల్లించడం లేదనీ అన్నారు. గత ప్రభుత్వం మాదిరే నియంతృత్వ పోకడలకు పోతే భవిష్యత్తులో చావుదెబ్బ తినక తప్పదన్నారు.

## ప్లే కార్డులతో న్యాయవాదుల నిరసన.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 11,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ సిద్దిపేటలోని న్యాయవాది ఎమ్.రవికుమార్ పై సిద్దిపేట టూ టౌన్ పోలీసులు దాడిని తీవ్రంగా ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లే కార్డ్స్ తో గురువారం నిరసన తెలియజేశారు. బాధితుల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలు భవిష్యత్తులో పునరావృత్తం కాకుండా ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గాజుల రామమూర్తి, మనుబోతుల సత్యనారాయణ,షేక్ మొహమ్మద్ ఖాసిం, బి.చిరంజీవరావు , సింగూ ఉపేందర్, అరికెల రవికుమార్ , మారపాక రమేష్,,కాసాని రమేష్,లక్ష్మి సరిత, ఎన్.ఉమా, బర్ల రాజశేఖర్, పి.నాగేశ్వరరావు, సిహెచ్. విజయ్ కుమార్,పాండురంగ విటల్, యాసా యుగంధర్ నాయుడు , శ్రీధర్, వేముల మధుకర్, ఎస్. రామకృష్ణ,అంకుష్ పాష తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు హెల్త్ కార్డుల పంపిణీ.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 11,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన హెల్త్ కార్డులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి పాటిల్ వసంత్ న్యాయవాదులకు శుక్రవారం అందజేస్తారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ గురువారం తెలియజేశారు. హెల్త్ కార్డులు రూ 2 లక్షల వరకు ఉపయోగించు కోవచ్చని డెంటల్, డెలివరీ కాస్మోటిక్సు కు హెల్త్ ఉపయోగపడదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ప్రభుత్వము నకు కృతజ్ఞతలు తెలుపుతూ, 2019 తర్వాత కూడా నోమోదు అయిన న్యాయవాదులకు కూడా తక్షణమే హెల్త్ కార్డులు జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తూ, హెల్త్ కార్డులు రెండు లక్షల నుండి 5 లక్షల వరకు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు ప్రధాన కార్యదర్శి ఎంఎస్ఆర్ రవి చంద్ర, సాదిక్ పాషా, డి. రవికుమార్, ఎస్. ప్రవీణ్ కుమార్ మహిళా రిప్రజెంటేటివ్ ఎన్.ప్రతిభ లు పాల్గొన్నారు.

## మద్య దుకాణం వద్దంటూ మహిళల ఆందోళన



చేగుంట జూలై 11 సీకే న్యూస్ రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ )చిన్న శంకరంపేట మండల్ మడూరు గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మద్యం దుకాణం వద్దంటూ మడూరు గ్రామ మహిళలు రొడ్డేక్కారు, స్థానిక బస్టాండ్ వద్ద మహిళలు నిరసన వ్యక్తం చేశారు గ్రామ శివారులో మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే పురుగుల మందు సేవించి చనిపోతామంటూ, ఈమద్యం దుకాణం మాకు వద్దంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు, అనంతరం మహిళలు మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఎలా నిర్మిస్తారని మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని ఇప్పటికే చాలామంది పిల్లల సైతం మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురయ్యారని గ్రామ సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే యువకులు పురుషులు మద్యానికి బానిసలు అవుతారని చాలామంది మహిళలు ఇప్పటికే తమ పుస్తె మట్టెలు అమ్ముకొని ప్రమాదానికి గురైన వారిని రక్షించుకోవడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు మద్యం సేవించి పురుషులు మద్యం మత్తులో మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని, మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేస్తే ఆత్మహత్యలు తప్పవని ఎట్టి పరిస్థితుల్లో అధికారులు స్పందించి మద్యం దుకాణం ఏర్పాటు కాకుండా చూడాలని వారు కోరారు, నరసమ్మ, సుజాత, అనురాధ, యాదమ్మ,తో పాటు వివిధ గ్రామసంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు

# విన్నపం ఒక పోరాట ఆధ్వర్యంలో గోరింటాకు డే సెలబ్రేషన్స్

- ప్రకృతి వరం గోరింటాకు
- ఏపీఎం స్వరూప రాణి




**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూలై 11:** హుజూర్నగర్ మండలం గోపాల పురం గ్రామంలో ప్రకృతి ప్రసాదించిన గోరింటాకు పండుగను విన్నపం ఓ పోరాటం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు చికూరి లీలావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏటీఎం తుమ్మల స్వరూప రాణి విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ పూర్వికులు మహిళలు ఆషాడ మాసంలో చేతులకు గోరింటాకు పెట్టుకోవడం వలన అందంతో పాటు ఆరోగ్యానికి మంచిదనే అభిప్రాయం నెలకొందని ఈ వర్షాకాలం ప్రారంభంలో వచ్చే చర్మ రోగాల నుండి రక్షించబడుతుందని ఆచార సంప్రదాయాలైన ఒక సైన్స్ అని భావితరాలకు కూడా ప్రకృతి ప్రసాదించిన గోరింటాకు యొక్క ప్రాముఖ్యతను తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో

హుజూర్నగర్ మండల సిసి పరిమళారాణి. మాట్లాడుతూ ప్రకృతిలో ఆకుల్లో అన్నిటికంటే ఒక గోరింటాకు మాత్రమే ఎర్రగా పండే స్వభావం ఈ ఆకుకే ఉందని ఇది ప్రతి ఒక్కరూ ఈ సీజన్లో గోరింటాకు పెట్టుకోవాలని అన్నారు.

విన్నపం ఒక పోరాటం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి సైన్స్ దాగిన గోరింటాకు రాష్ట్ర ప్రభుత్వం ఆషాడ మాసంలో ఒకరోజున ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం కొన్ని సంవత్సరాలుగా మా గ్రామంలో మహిళల సమక్షంలో నిర్వహిస్తున్నామన్నారు.ఇది భావితరాలకి ఒక మంచి ఆరోగ్య సూచన ఇలాంటి వాటిని గుర్తించాలన్నారు.

ఈ కార్యక్రమంలోసుజాత, దొంతకాని విజయ, రమాదేవి, సంధ్య, గిరిజ, లక్ష్మి,అంజమ్మ,పుష్ప,జేరిన,అరుణ, ఆశ,గురువమ్మ,ఈశ్వరమ్మ, యశోద,ఇందిరమ్మ, చిన్న పాప తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది పై చేయి చేసుకున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలి

- పోలీసుల చర్యలను నిరసిస్తూ న్యాయవాదుల విధుల బహిష్కరణ



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూలై 11:** సిద్దిపేట బార్ అసోసియేషన్ సీనియర్ సభ్యులు, ప్రముఖ న్యాయవాది ఎం. రవికుమార్ పట్ల సిద్దిపేట టూ టౌన్ ఏఎస్ఐ ఉమారెడ్డి మరియు సీఐ లు దురుసుగా ప్రవర్తించి అతనిపై చేయి చేసుకొన్న తీరును తీవ్రంగా నిరసిస్తూ హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టుముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ

న్యాయవాదుల పట్ల పోలీస్ లు ప్రవర్తిస్తున్న విధానం చాలా హేయనీయమని, వారి తీరుని అక్షేపణియంగా ఉందని ఇలానే ప్రవర్తిస్తే న్యాయవాదుల సత్తా ఏంటో తెలియజేస్తామని ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ ల తీరుకు నిరసన తెలియజేస్తూ న్యాయవాదులు మరో రెండు రోజులు విధులను బహిస్కరించాలని ప్రకటన చేయడం జరిగింది.న్యాయవాది పట్ల దురుసుగా ప్రవర్తించిన సంబంధిత సిద్దిపేట టూ టౌన్ పోలీసులపై శాఖా పరమైన చర్యలు తీసుకుని వారిని విధుల నుండి సస్పెండ్ చేయాలని న్యాయవాదులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయవాది పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకొని వారిని విదుల నుండి తొలగించాలని లేనట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు పోరాటాన్ని ఉదృతం చేస్తారని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య యాదవ్ , న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నట్టే సత్యనారాయణ,వీజీకే మూర్తి,చనగాని యాదగిరి, కుక్కడపు సైదులు,నారాయణ రెడ్డి, జాయింట్ సెక్రటరీ నగేశ్ రాథోడ్, లతిఫ్,అంజయ్య,రమణ రెడ్డి,పాలేటి శ్రీనివాస్ రావు, బాణావత్ సురేష్ నాయక్, కొట్టు సురేష్, నాయక్,శంకర్ నాయక్,శ్రీను నాయక్,నాగేందర్,రామినేని వెంకటేష్, ఉదారి యాదగిరి,సైదా హుస్సేన్, పసుపులేటి వీరు, మునగపాటి గోపీనాథ్, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, రామ లక్ష్మారెడ్డి, ప్రశాంత్,మహేష్ నాయక్, శ్రీను నాయక్, మద్దుల నాగేశ్వరరావు, అడవి రాముడు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క ను కలిసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్,పి,ఆర్,ఓ ఇశ్రత్ జహాన్



**సి కే న్యూస్ (సంపత్) జూలై11:** తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ రూరల్,డెవలప్మెంట్ మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి,దినసరి సీతక్క ను మరియు నూతనంగా నియమించబడ్డ తెలంగాణ రాష్ట్ర మహిళా కో ఆపరేటివ్ డెవలప్మెంట్ చైర్మన్ బంద్రు శోభారాణి ని కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపిన నేషనల్ హ్యూమన్,రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర పౌర సంబం ధాల అధికారిని ఇశ్రత్ జహాన్,ఈ సందర్బంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రం లో ఉమెన్,ట్రాఫికింగ్ జరగకుండా చూస్తున్నారని మరియు మహిళల పట్ల ఎవరైన అసభ్యంగా,ప్రవర్తించిన కళాశాల పాఠశాల విద్యార్థి నులనువేధించిన కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు.అలాగే రాష్ట్రం లో ఇటువంటి సంఘటన లు జరగకుండా,వాటి నివారణలో హ్యూమన్ రైట్స్ సభ్యులు, మహిళా సంఘాలు,మహిళా కౌన్సిల్,సభ్యులు,అందరు కూడ,ప్రభుత్వం తో కలిసి పని చేయాలనీ ఎక్కడ ఎటువంటి సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులకు,ప్రభుత్వానికి సమాచారం అందించాలని కోరారు.అలాగే మహిళలకు

పూర్తి రక్షణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు.అలాగే నూతనంగా ఎన్నికైన రాష్ట్ర మహిళా చైర్మన్ బంద్రు శోభా రాణి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళల పట్ల విద్యార్థినుల పట్ల అసభ్యం గా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు.అదే విధంగా పురుషులకు సమానంగా,మహిళలు అన్ని రంగాల్లో రానించాలని ప్రభుత్వం,మహిళల పట్ల చిత్త శుద్ధితో పని చేస్తుందని మహిళల కొరకు విద్యార్థి నుల కొరకు ప్రభుత్వం షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని వారు అమ్మాయిలకు రక్షణ గా నిలుస్తున్నారని అన్నారు.ఏదైనా అనుకోని సంఘటన జరిగితే ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావాలని మహిళా మంత్రి వద్దకు కాని లేదా తన వద్ద కు నేరుగా వచ్చి కలవాలని సూచించారు.

# మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదీవాసి ప్రజల సంక్షేమమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం.



ఎస్పీ రోహిత్ రాజు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 11,** చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత గ్రామాలైన చెన్నాపురం, ఎర్రంపాడు, బత్తినపల్లి,బట్టిగూడెంలోని ఆదీవాసి ప్రజలకు చర్ల పోలీసుల ఆధ్వర్యంలో ఈ రోజు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎర్రంపాడు, బత్తినపల్లి,బట్టిగూడెం గ్రామస్తులకు ప్రత్యేకంగా వాహనాలను ఏర్పాటు చేసి వారిని చెన్నాపురం గ్రామానికి తరలించారు. చెన్నాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రారంభించారు. సుమారుగా 150 కుటుంబాలకు నిపుణులైన వైద్యుల చే వైద్య చికిత్సలు నిర్వహించి,మందులు పంపిణీ చేశారు. అనంతరం అక్కడ ఉన్న చిన్న పిల్లలకు దుస్తులు, బిస్కెట్ ప్యాకెట్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల సంక్షేమం కోసం జిల్లా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే ఈ రోజు తెలంగాణ -చత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దు గ్రామాలలోని ఆదీవాసి ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. వర్షాకాలం కారణంగా వర్షపు నీరు నిల్వ ఉండడం వలన దోమలు అధికమై మలేరియా,డెంగ్యూ లాంటి విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరు తమ చుట్టు ప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అనంతరం చెన్నాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థుల తో ఎస్పీ ముచ్చటించారు.నిషేధిత సిపిఐ మావోయిస్టు లు తమ మనుగడ కోసం ఆదివాసి ప్రాంతాలు అభివృద్ధి చెందకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అతి త్వరలోనే చెన్నాపురం,పూసుగుప్ప గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత మావోయిస్టులకు సహకరించవద్దని, మావోయిస్టుల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ మెడికల్ క్యాంపునకు సహకరించిన వైద్య బృందానికి మరియు చర్ల పోలీస్ అధికారులకు ఈ సందర్భంగా ఎస్పీ గారు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వర్ ఐపిఎస్,చర్ల సీఐ రాజువర్మ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎస్సైలు నర్సిరెడ్డి,పీవిఎన్ రావు మరియు చర్ల సీ హెచ్ సి వైద్యులు సాయి వర్ధన్,పెడియాట్రిక్ వైద్యులు విజయా రావు,జనరల్ ఫిజీషియన్స్ డాక్టర్స్ లోకేష్, దివ్య గైనకాలజీ వైద్యురాలు శ్రీకాంతి మరియు తదితరులు పాల్గొన్నారు.

**పూసుగుప్ప మరియు ఉంజుపల్లి సి ఆర్ పి ఎఫ్ క్యాంపుల ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.**

తెలంగాణ ఛత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు గ్రామాలైన ఉంజుపల్లి మరియు పూసగుప్ప లోని సిఆర్పిఎఫ్ క్యాంపులను గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. నిషేధిత సిపిఐ మావోయిస్టుల కార్యకలాపాల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అవసరమతంగా ఉండాలని సూచించారు.ఈ రెండు క్యాంపుల లో ప్రస్తుతం జరుగుతున్న కొన్ని నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం అక్కడ అధికారులు మరియు సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామని అన్నారు.

## భూక్య ప్రవీణ్ రాథోడ్ విగ్రహ ఆవిష్కరణ



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి జులై 11**

గతేడాది విషాదకరంగా ప్రాణాలు కోల్పోయిన యువ యూపీఎస్సీ (సివిల్ సర్వీస్) ఔత్సాహికుడు భూక్యా ప్రేమకుమార్, పద్మ దంపతుల కుమారుడు భూక్య ప్రవీణ్ రాథోడ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థ%శీ%గా కుటుంబ సభ్యులు విగ్రహాన్ని ఆవిష్కరించి ఘన నివాళులు సమర్పించారు.ప్రవీణ్ మరణించిన తర్వాత తెలంగాణ ప్రభుత్వంలో వెలువడిన కానిస్టేబుల్ ఫలితాలలో ఏఆర్ కానిస్టేబుల్ ఎంపికయ్యాడు, ఐఏఎస్ అధికారి అవ్వాలనేది తన జీవిత లక్ష్యం. ప్రవీణ్ యొక్క విశేషమైన కథ వెలుగులోకి వచ్చింది, ఇది అతని అంకితభావం,కృషికి నిదర్శనం.

విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్ , పెగల్లపాడు ఎంపీటీసీ బానోత్ సరోజిని , రాంపురం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ రమేష్ఇందిరా పాల్గొని ప్రవీణ్ రాథోడ్ స్మారకార్థం నివాళులర్పించారు.

ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హాజరై నివాళులర్పించారు.

## గంగారం ఆశ్రమ పాఠశాల మొక్కలు నాటిన ఉపాధ్యాయులు



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి జులై 11**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశానుసారం స్థానిక మండల పరిధిలోని ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారం నందు పాఠశాల గార్డెన్ ను గ్రామ పంచాయతీ సెక్రెటరీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వెలుగు సిబ్బంది కలిసి మొక్కలను నాటారు.ఇందులో భాగంగా ఎక్కువ ఆదాయాన్ని ఇచ్చే ఆరోగ్యానికి ఉపయోగపడే మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక జనాభా వల్ల దేశానికి కలిగే అనర్ధాల పై అవగాహన



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,జులై 11:** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గురువారం టేకులపల్లి లోని కస్తూర్బా గాంధీ గురుకులంలో గవర్నమెంట్ హై స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు అధిక జనాభా వల్ల దేశానికి జరిగే అనర్ధాలపై అవగాహన తరగతులు,ర్యాలీలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మోకాళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నియంత్రణ లేని జనాభా పెరుగుదల వల్ల అనుకున్న స్థాయిలో ప్రగతి సాధించలేకపోతున్నామని వనరులు తరిగిపోతున్నాయని కాబట్టి జనాభా నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు కుటుంబ నియంత్రణలో పురుషుల భాగస్వామ్యం చాలా ముఖ్యమని బిడ్డకు బిడ్డకు తగిన ఎడమ కు తాత్కాలిక కుటుంబానియంత్రణ పద్ధతులు పాటించాలని చిన్న కుటుంబం వల్ల చింత లేని ఆదాయంతో కూడిన ఆరోగ్యవంతమైన జీవితాన్ని జీవించవచ్చు అని అన్నారు స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ మాట్లాడుతూ వివాహ వయస్సు అమ్మాయిలకు 21 అబ్బాయిలకు 25 సంవత్సరాలు అని పిల్లలు చక్కగా చదువుకొని జీవితంలో స్థిరపడిన తర్వాతనే వివాహం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హై స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ ,కస్తూర్బా గాంధీ ప్రిన్సిపల్ సంతు, హౌస్ సర్జన్ డాక్టర్ భూపతి రెడ్డి మెడికల్ సోషల్ వర్కర్ లు దేవకీదేవి, భద్రమ్మ,హెల్త్ ఎడ్యుకేటర్స్ లక్ష్మీబాయి, కృష్ణవేణి, అమ్మని, మెడికోస్ అకహ్య రెడ్డి, హిమాని ఫౌజుదర్,రవి శ్రేయాని, సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, సూపర్వైజర్ గుజ్జా విజయ, ఏఎన్ఎంలు తరంగిణి చంద్రకళ ఆశా కార్యకర్తలు లక్ష్మి పద్మ సక్కు నాగమణి సుజాత అరుణ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలు సమస్యలు పరిష్కారం కోసం ఆధార్ పార్టీ..

**నియమకపు పత్రం అందించిన ఈడా శేషగిరి రావు..**

**ఖమ్మం / తల్లాడ జులై 11 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా తెలంగాణ ఏజెన్సీ ప్రాంత గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంటే కేశవ గౌడ్ ను నియమించారు. ఈ మేరకు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఈడా శేషగిరిరావు నుండి ఆయన నియామకపు ఉత్తర్వులను అందుకున్నారు. ఈ సందర్భంగా కేశవ్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతం కోసం నిరంతరం అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. నాపై ఎంతో నమ్మకం, విశ్వాసం ఉంచి ఈ పదవి అప్పగించారని, పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేస్తానని వెల్లడించారు. సమాజంలో వెనుకబడిన వర్గాల కోసమే ఆధార్ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల తో పాటు అగ్రకులంలో పేదలను గుర్తించి వారి సమస్యల పరిష్కారానికి పార్టీ అధినేత శేషగిరిరావు పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. తనకు ఈ అవకాశం కల్పించిన అధ్యక్షులు వారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# గిరిజన విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని

- తెలంగాణ గిరిజన సంఘం
- రాష్ట్ర సహాయ కార్యదర్శి భూక్య వీరభద్రం

**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గం బాధావత్ హాథీరాం నాయక్:**
హైదరాబాద్ లో జరిగిన సందర్భంగా రాష్ట్ర ప్రతినిధి బృందం ఈ రోజు గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి గారికి కలిసి మెమరాండం ఇవ్వడం జరిగింది. కలిసినవారిలో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మ నాయక్, ఆర్ శ్రీరాం నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి భూక్యా వీరభద్రం, ఎం బాలు, కె శంకర్,భూక్యా హరి,రాష్ట్ర నాయకులు బాలాజీ, భూక్యా కృష్ణ,బన్సీ లాల్, గన్యా నాయక్,విజయ బాయి,వడ్యా అశోక్,రాంకుమార్,రవి నాయక్ తదితరులు ఉన్నారు.



గిరిజన విద్యా సంస్థల్లో కనీస వసతులను మెరుగుపరచాలి
-కనీస సదుపాయాలు లేని గిరిజన గురుకుల, ఆశ్రమ, కాలేజీ హాస్టల్స్ లో తక్షణం పరిష్కరించాలి.
-గురుకులాల్లో ప్రవేశపరీక్ష రాసినా సీట్లు రాని వారికి, పరీక్ష రాయకుండా దరఖాస్తు చేసుకున్న వారందరికీ త్వరితగతిన సీట్లు కేటాయించాలి.
-2020 నుండి ఆర్థిక శాఖలో పెండింగ్లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం సీట్ల పెంపు ఫైల్ నెంబర్. %జ.చీశీ.840/ఔఎబఐ ఢ జుఐఅ ూ%1/2020 అనుమతి సాధించి 2024-25 విద్యా సంవత్సరంలోనే అమలు చేయాలి.
విద్యా సంవత్సరం ప్రారంభమయి నెలరోజులు గడుస్తున్నా గిరిజన గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్, కాలేజీ హాస్టల్స్ లో కనీస సదుపాయాలు లేక గిరిజన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గత 10 రోజులుగా రాష్ట్రవ్యాపితంగా గిరిజన విద్యాసంస్థల్లో పర్యటనలు చేస్తూ గిరిజన విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నది. ఈ పర్యటనల్లో అనేక సమస్యలు మా సంఘం దృష్టికి వచ్చాయి. క్రింది నుండి పై స్థాయి అధికారుల వరకు నిర్లక్ష్యం స్పష్టంగా కనపడింది.
-మెనూను సక్రమంగా అమలు చేయకుండా నాసిరకంగా భోజనాలు పెడుతున్నారు.
-కొన్ని చోట్ల నీళ్ళచారు. ఉడికీ ఉడకని అన్నం పెడుతున్నారు. మరికొన్ని చోట్ల అన్నంలో పురుగులు కూడా కనబడ్డాయి.
-జిసిసి నుండి సరఫరా చేస్తున్న మొత్తం సరుకులు ముక్కిపోయి పురుగులుపట్టి వాసనవస్తున్నాయి. వాటినే వాడుతూ విద్యార్థుల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు.
-ఎక్కువ ఆశ్రమ పాఠశాలల్లో పర్మినెంట్ ఉపాధ్యాయులు లేక బోధన సక్రమంగా జరగడంలేదు. ఖాళీలను తక్షణం భర్తీ చేయాలి.
-అన్ని పాఠశాలల్లో ఆర్ఆర్ వాటర్ ప్లాంట్లు నిర్మించాలి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు మరుగుదొడ్లు లేవు. ఉన్న మరుగుదొడ్లకు తలుపులు లేవు. క్లీనింగ్ సక్రమంగా లేక కంపుకొడుతున్నాయి.
-భోజన శాలలు లేక తరగతి గదుల్లోనే భోజనాలు చేస్తున్నారు.
-కొన్ని పాఠశాలలకు కాంపౌండ్ వాల్ లేక పందులు వస్తున్నాయని విద్యార్థులు వాపోయారు. ప్రహరీ గోడ నిర్మించి సోలార్ విద్యుత్ లైన్ వేయాలి.
-పాఠశాలల్లో దోమలు నివారణ చర్యలు తీసుకోక పోవడం వలన వైరల్ ఫీవర్, డెంగ్యూ, మలేరియా వచ్చే ప్రమాదం ఉన్నది.
-గత 15 సం.రాలుగా పనిచేస్తున్న సిఆర్టీలు, డైలీవేజ్ వర్కర్లను పర్మినెంట్ చేయడం లేదని, వేతనాలను కూడా పెంచడంలేదని మా దృష్టికి వచ్చింది. వారి సమస్యలను తక్షణం పరిష్కరించాలి.
-కొన్ని జిల్లాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉన్నది.
-పాఠశాలల్లో ఆడుకోవడానికి ఆటస్థలాలు లేని వాటిలో ఏర్పాటు చేయాలి.
-ఆశ్రమ పాఠశాలల్లో కంప్యూటర్లు ఇచ్చారు. కానీ శిక్షణ ఇచ్చే ఉపాధ్యాయులు లేరు.
-గురుకుల, ఆశ్రమ కాలేజీ హాస్టల్స్ పర్యవేక్షణ ఉండకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర వ్యాపితంగా క్యాంపెయిన్గా అధికారుల పర్యటనలు చేయాలి.
2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమయింది. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న గురుకుల, ఆశ్రమ కాలేజీ హాస్టల్స్లో ప్రవేశ పరీక్షలో సీట్లు పొందిన విద్యార్థులు చేరారు. పరీక్ష రాసినా సీట్లు రానివారు, పరీక్ష రాయకుండా సీట్లకొరకు దరఖాస్తు చేసుకున్నారు. ప్రతియేటా 22 వేలకు పైగా గిరిజన విద్యాసంస్థల్లో సీట్లు కావాలని దరఖాస్తు చేసుకుంటున్నారు. కాని 12 వేలకు మించి సీట్లు ఇవ్వడంలేదు. సుమారు 10 వేల మందికి పైగా గిరిజన విద్యార్థులు గత్యంతరం లేక ప్రైవేట్ విద్యాసంస్థలను ఆశ్రయిస్తున్నారు. డొనేషన్లు, ఫీజులు కట్టుకోలేక మధ్యలోనే చదువును మానేస్తున్న విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. గిరిజన సంక్షేమ శాఖ నిధులతో ప్రైవేట్ కార్పోరేట్ పాఠశాలల్లో చదివిస్తున్న బెస్ట్ అవైలబుల్ పథకం (బిఎఎస్) ప్రారంభంలో ఇచ్చిన 6000 సీట్లు మాత్రమే ఉన్నాయి. ఈ పథకంలో సీట్లు కావాలని ప్రతి సంవత్సరం 12 నుండి 14 వేలకు పైగా దరఖాస్తులు వస్తున్నాయి. 6 వేల సీట్లలో కేవలం ఖాళీ అయిన వాటినే భర్తీ చేయగా ఏడాదికి ఒక్కో జిల్లాకు సగటున 20 నుండి 30 సీట్లకు మించడం లేదు. సీట్ల సంఖ్యను మరో 2000 పెంచాలని 2020లో గిరిజన సంఘం మెమోరాండం ఇచ్చిన ఫలితంగా గిరిజన శాఖ అనుమతి కోసం ఆర్థిక శాఖకు ఫైల్ పంపింది. అప్పటి నుండి ఇప్పటివరకు గిరిజన శాఖ ఉన్నత అధికారులు ఆర్థికశాఖపై వత్తిడి ఒత్తిడి తీసుకొచ్చి అనుమతి సాల్చడంలో గిరిజన సంక్షేమ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.

# బొగ్గు గనుల ప్రైవేటీకరణ. వేలం ప్రక్రియను నిలిపివేయాలి.

- సిపిఐ జిల్లా నాయకులు జి రామ్ చందర్



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,జులై 11,**బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బొగ్గు బ్లాకుల ప్రైవేటు కన్నా నిర్ణయం తెలంగాణలోని సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసే కుట్రలో భాగమైన అని అన్నారు. బొగ్గు ఉత్పత్తిలో వందేళ్లకు పైగా అనుభవం ఉన్న సింగరేణి సంస్థకు బొగ్గు బ్లాక్లను కేటాయించవలసిన కేంద్రం ఆదాని. అంబానీ లాంటి మిత్రులతో కుమ్మక్కై జాతీయ సంపదను దోచి పెట్టేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని విమర్శించారు. తెలంగాణలోని బొగ్గు గనుల ప్రైవేటీ కరిస్తే సింగరేణి ప్రాంతాలకు మనుగడ ఉండదని కార్మికుల హక్కులు ధరించకపోవడంతో పాటు తొలగింపు ప్రక్రియను వేగవంతం చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు సింగరేణి సంస్థ లేని తెలంగాణను చూడలేమని సింగరేణి కార్మికుల ఉద్యమం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని అలాంటి సింగరేణి లేకుండా చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. కేంద్ర నిర్ణయంతో సింగరేణి కార్మికులు ఆందోళనకు గురి అవుతున్నారని వీరికి కోల్ బెల్ట్ ప్రాంతాల ఎమ్మెల్యేలు. ఎంపీలు భరోసా కల్పించవలసిన అవసరం ఉందని సిపిఐ జిల్లా నాయకులు జి రామ్ చందర్ అన్నారు.

# ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) చంద్రుగొండ ఆటో అడ్డా నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా మలకం వెంకటేశ్వర్లు



**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాధావత్ హాథీరాం నాయక్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గా మల్కం వీరభద్రం ఏకగ్రీవ ఎన్నిక
చంద్రుగొండ ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అడ్డా ప్రెసిడెంట్ గ మల్కం వీరభద్రం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది , వైస్ ప్రెసిడెంట్ గా, పత్తిపాటి మోహన్ రావు , కోశాధికారిగా రేపాల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా నేలాల నవీన్ ను ఎన్నుకున్నారు, సలహాదారులుగా తాటి అరుణ్, కొమ్ముగిరి కామేశ్వరరావు, ముఖ్య సలహాదారులు, బాపట్ల పూర్ణచంద్రరావు, వల్ల మల్ల సాంబయ్య, నల్లగట్ల జమలయ్య, ను ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన అడ్డా ప్రెసిడెంట్ మల్కం వీరభద్రం మాట్లాడుతూ ఆటో కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని వారి సమస్యల పరిష్కారం కోసం నా వంతు కృషి చేస్తానని తెలిపారు

# మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించే బాధ్యత కూడా మనదే

- తల్లాడ లైన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు

**ఖమ్మం / తల్లాడ జులై 11 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం తల్లాడ పాఠశాల నందు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు .ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా రెండవ రోజు తల్లాడ స్కూల్ నందు మొక్కలు నాటాతున్నామన్నారు . మొక్కలు చాలా నాటుతున్నాం కానీ వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా తీసుకోవాల్సిందిగా ప్రతి ఒక్కర్ని కోరారు . ఈ కార్యక్రమంలో డిస్టిక్ క్యాబినెట్ సభ్యులు దారా శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట్ నారాయణరెడ్డి,సెక్రెటరీ కటిక వెంకటేశ్వరరావు, ట్రెజరర్ శీలం వెంకట్రెడ్డి, యాచవరపువెంకట్ రెడ్డి, దాసరి శ్రీనివాసరావు, మల్లారం స్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.



# తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యవర్గ సభ్యులుగా బయ్యని నరేష్ నియామకం



**సి కే న్యూస్ (సంపత్) జులై 11:** తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యవర్గ సభ్యులుగా బయ్యని నరేష్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ నరేష్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఆనంతరం నరేష్ మాట్లాడుతూ... నా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు కొప్పుల హరినాథ్ కు మరియు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాని అన్నారు. ముదిరాజ్ మహాసభ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని, ముదిరాజులు సామాజిక ఆర్థిక రాజకీయ సంస్కృతిక రంగాలలో అభివృద్ధి చెందడం కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు.

# రాష్ట్రపతి, ప్రధాని ఎవరైనా గురువులకే ప్రత్యేక స్థానం..

రెడ్డిగూడెం ఉపాధ్యాయుల ఆత్మీయ వీడ్కోలు సభలో తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు..



**ఖమ్మం / తల్లాడ జులై 11 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** దేశ ప్రథమ పౌరుడు రాష్ట్రపతి అయినా, ప్రధానమంత్రి అయినా ఎవరైనా వారి గురువులు కనిపిస్తే నమస్కరించాల్సిందేనని, అంతటి మహోత్తరమైన స్థానం ఉపాధ్యాయులకే దక్కుతోందని తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు అన్నారు. గురువారం తల్లాడ మండలంలోని రెడ్డిగూడెం(కొడవటిమెట్ట) ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన స్పందన, వరప్రసాద్ లకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం గ్రామ మాజీ సర్పంచ్ బద్దం నిర్మల కోటిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ టీచర్ అనగానే పాఠాలు చెప్పి వెళ్లిపోయామా అనేది కాకుండా విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది, మంచి విద్యాబుద్ధులు నేర్పించి విద్యార్థులతో పాటు వాళ్ళ తల్లిదండ్రుల మన్నలను పొందటం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులుగా కాకుండా సేవా కార్యక్రమాల్లో కూడా రాణించారని వారి సేవలను గుర్తు చేశారు. అనంతరం వారిని శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బద్దం కోటిరెడ్డి, పైడిపల్లి రవి, ఉపాధ్యాయులు సునీత, శివరాణి, ఎస్ఎంసి మాజీ చైర్మన్ మోదుగు రజిని, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ,చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్.

**సీకే న్యూస్ ప్రతినిధి** ఈ సందర్భంగా బేసిక్ ట్రైనింగ్ లో భాగంగా డి.టి.సి. (జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్) లో శిక్షణ పొందుతున్న ట్రైనీ కానిస్టేబుల్స్ తో ఎస్పీ మాట్లాడుతూ.. ఈ 9-నెలల బేసిక్ ట్రైనింగ్ మిమ్మల్ని మానసికంగా, శారీరకంగా దృఢంగా చేస్తుందని, సర్వీసు మొత్తం ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడుతుంది అన్నారు. ట్రైనీ కానిస్టేబుల్స్ అందరు ఇన్స్ట్రక్టర్స్ చెప్పిన లా-క్లాస్ లను శ్రద్ధగా విని, గ్రౌండ్ నందు బాగా ప్రాక్టీస్ చేయాలని సూచించారు. ఈ ట్రైనింగ్ ద్వారా డైలీ విధులలో ఎదురయ్యే సమస్యలను ఏవిధంగా అధిగమించాలని, అత్యవసర, విపత్కర సమయాలలో సైతం ఏ విధంగా నిలబడలనే ధైర్య సహసాలను మనలో నింపుతుంది అని అన్నారు. ట్రైనింగ్ విజయవంతంగా పూర్తి చేసి ఫైనల్ పరీక్షలలో ఉత్తీర్ణత పొంది మీ మీ జిల్లాల్లో సమర్ధవంతంగా విధులు నిర్వహించి, జిల్లా, రాష్ట్ర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.
అనంతరం ట్రైనీ కానిస్టేబుల్స్ ఒక్కొకరితో మాట్లాడుతూ వారికి ఏమైన సమస్యలున్నాయ అని అడిగి తెలుసుకున్నారు, అనంతరం డి.టి.సి. ప్రిన్సిపాల్, డ్రిల్, లా- క్లాస్ ఇన్స్ట్రక్టర్స్ తో మాట్లాడుతూ ట్రైనీ కానిస్టేబుల్స్ కు నాణ్యమైన శిక్షణను అందించాలని రోజు గేమ్స్ నందు అందరు పాల్గొనేలా చూడాలని ఆదేశించారు. అనంతరం ట్రైనీ కానిస్టేబుల్స్ తో కలిసి బోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డి.టి.సి.ప్రిన్సిపాల్ అదనపు.ఎస్పీ. ఎ.సంజీవ రావ్, వైస్.ప్రిన్సిపాల్, డియస్పి. రమేష్, చీఫ్ డ్రిల్ ఇన్స్ట్రక్టర్ ఆర్.ఐ. శ్రీనివాస్, ఇన్స్ట్రక్టర్ తదితరులు పాల్గొన్నారు.



CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# 'ఐఏఎస్'లో సమూల మార్పులు అవసరమా?

రైతు నాయకుడైన చరణ్ సింగ్ 1967లో ముఖ్యమంత్రి కాగానే తన చీఫ్ సెక్రటరీ బిబి సింగ్‌ను పిలిచి 'నాకు మెరికల్లాంటి నలుగురు యువ ఐఏఎస్ అధికారులు కావాలి. వారు మన రాష్ట్రానికి చెందినవారై ఉండకూడదు. దక్షిణాది వారైనా, పంజాబీవారైనా సరే..' అన్నారు. మన దేశం ఆహార ధాన్యాల సంక్షోభంలో ఉన్న కాలమది. అమెరికా నుంచి ఓడ రాకపోతే భారత దేశ ప్రజలు ఆకలితో మాడిపోతారని అమెరికా అధ్యక్షుడు లిండన్ జాన్సన్ సైతం వ్యాఖ్యానించిన రోజులవి. ఉత్తర ప్రదేశ్‌లో ఆహార సంక్షోభాన్ని నివారించాలంటే నల్లబజారులో ఆహార ధాన్యం విక్రయించకుండా చర్యలు తీసుకోకతప్పదని చరణ్ సింగ్ భావించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన నలుగురు అధికారులను తన వద్దకు పిలిపించుకుని వారికి నాలుగు కొత్త జీపులతో పాటు రూ. 150 ప్రత్యేక వేతనంగా ఇస్తానని తెలిపారు. 'మీరు రాష్ట్రమంతటా తిరగండి. ఎక్కడ అక్రమాలు జరిగినా నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకోండి.. మీ వెనుక నేనున్నాను' అని చెప్పారు. ఆ నలుగురు ఐఏఎస్ అధికారులు నెల రోజులు రాష్ట్రమంతటా తిరిగారు. అక్రమ నిల్వలు చేసిన వ్యాపారుల పైన, తిండి గింజలను సరిగ్గా పంపిణీ చేయని వారి పైన పోలీసుల సహకారంతో దాడులు చేశారు. మార్కెట్‌పై అక్రమార్కుల పట్టును బద్ధలుకొట్టారు. మరో వైపు పంపిణీ యంత్రాగం కూడా అప్రమత్తమై పేదలకు ఆహార ధాన్యాలను సక్రమంగా పంపిణీ చేయడంలో నిమగ్నమైంది. ఉత్తర ప్రదేశ్ కరువు, ఆకలి చావుల పాలిట పడకుండా చరణ్ సింగ్ కాపాడారు. తర్వాత దేశంలో వచ్చిన హరిత విప్లవం ఆహార రంగ పరిస్థితులను మార్చింది. 'మీరు ఇతర రాష్ట్రాల అధికారులను ఎందుకు నియమించారు?' అని చరణ్ సింగ్‌ను అడిగితే 'ఇక్కడి అధికారులైతే వారికెవరో బంధువులు ఉంటారు. వారిపై ఒత్తిళ్లు వస్తాయి. పైగా మన రాష్ట్రంలో అంతా కుల రాజకీయాలే. అందువల్ల ఏ పంజాబీ అధికారో, దక్షిణాది అధికారో అయితే ఏ ఒత్తిళ్లు లేకుండా పనిచేస్తారు' అని చెప్పారు.

నాయకుడు నిజాయితీగా ఉంటే అధికారులను సమర్థంగా పనిచేయించగలరు అన్నదానికి చరణ్ సింగ్ ఉదంతం ఒక ఉదాహరణ. అప్పుడంటే ఇతర రాష్ట్రాలవారితో పనిచేయించుకుంటే ఫలితాలు వస్తాయన్న నమ్మకం ఉండేది. ఇప్పుడు రాజకీయ నాయకుల నీచత్వం వల్ల, అసమర్థత, అజ్ఞానం వల్ల అన్ని ప్రాంతాల అధికారులు ఎక్కడ పనిచేసినా ఆ నేతల మకిలిని తమకు కూడా అంటించుకుంటున్నారు. నిజానికి ఒక ప్రభుత్వం విఫలమైతే, అధికారులను నిందించి లాభం లేదు. రాజకీయ నాయకత్వం దౌర్భాగ్యం వల్ల ఐఏఎస్ అధికారులు కూడా దిగజారిపోతున్నారనడంలో సందేహం లేదు. 'ఐఏఎస్ అధికారుల ఎంపిక చాలా పకడ్బందీగా జరుగుతుంది. చాలా తెలివిగలవారిని సమర్థులను ఎంపిక చేస్తారు. అటువంటప్పుడు వారు ఎందుకు సమర్థంగా పనిచేయలేరు? రాజకీయ నాయకులు సక్రమంగా ఉంటే వారు కూడా సక్రమంగా పనిచేస్తారు' అని మాజీ ఐఏఎస్ అధికారి ఆల్ఫోన్స్ ఒక సందర్భంలో చెప్పారు.

కాని రాజకీయ నాయకులు అధికారులను తమ అవినీతి కూపంలోకి లాగడం, అక్రమార్జన ఎలా చేయవచ్చో అధికారులు కూడా నేతలకు నేర్పించడం ఒక విషవలయంగా మారింది. ఒక ఉత్తరాది ముఖ్యమంత్రికి ఆయన నమిలే పొగాకు (ఖైనీ)ను సీనియర్ అధికారులే అందించేవారు. ఆ ముఖ్యమంత్రి, తన స్వంత పనులను చేసి పెట్టని అధికారులను ఎడాపెడా బదిలీ చేసేవారు. రాజకీయ నాయకులతో పాటు క్విడ్ ప్రో కేసుల్లో అనేక మంది ఐఏఎస్ అధికారులు కోర్టు చుట్టూ తిరిగిన ఉదంతాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో ఉన్నాయి. ఈ విషయం తెలిసినప్పటికీ విభజిత ఆంధ్రప్రదేశ్‌లో కూడా పలువురు అధికారులు గత అయిదేళ్లలో ముఖ్యమంత్రి అండతోనే విశృంఖలంగా వ్యవహరించారు. ముఖ్యమంత్రి స్వయంగా ఒక అవినీతి అధికారిని తన వద్ద చేర్చుకోవడం కోసం ఢిల్లీలో హోంమంత్రి చుట్టూ తిరిగిన సందర్భాలున్నాయి. ఏపీలో కొందరు ఉన్నతాధికారులు అసైన్డ్ భూములు, ప్రభుత్వ, ప్రైవేట్ భూముల ఆక్రమణ, అవినీతి కార్యకలాపాలకు పాల్పడడం, అధికార పార్టీ రాజకీయ ప్రత్యర్థులను తప్పుడు కేసుల్లో ఇరికించడం, పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగపరచడం, విచ్చలవిడిగా అప్పులను ప్రోత్సహించడం, తప్పుడు పనులు చేసేందుకు ఒప్పుకోని తోటి అధికారులనే తీవ్రంగా వేధించడం వంటి అనేక దురాగతాలకు పాల్పడ్డారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో ఉన్న కొందరు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరించారు. వారు ఎందుకలా చేశారు? అధికారం తమకు శాశ్వతంగా ఉంటుందని భావించారా? లేక తమను బానిసలుగా చేసుకున్న రాజకీయ నేతలు శాశ్వతంగా రాజ్యమేలుతారని అనుకున్నారా? తర్వాత అధికారంలోకి వచ్చే నేతలు ఇలాంటి వారిని చీదరించుకోకుండా ఎలా ఉంటారు?

అధికారులతో సక్రమంగా పనిచేయించుకోవడం అనేది ఒక కళ. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మూడు రోజుల క్రితం తన ప్రిన్సిపల్ సెక్రటరీగా పికె మిశ్రాను, జాతీయ భద్రతా సలహాదారుగా అజిత్ దోవల్‌ను మళ్లీ నియమించారు. ఆయన ఒకసారి వ్యక్తుల సమర్థతను విశ్వసించారంటే వారిని వదిలే అవకాశం లేదు. 1968 బ్యాచ్‌కు చెందిన కేరళ అధికారి అయిన అజిత్ దోవల్ 2014 నుంచీ మోదీ సలహాదారుగానే కొనసాగుతున్నారు. ఇక పికె మిశ్రా గురించి చెప్పనక్కర్లేదు. 2001లో నరేంద్రమోదీ తొలిసారి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విశాఖపట్టణానికి చెందిన గుజరాత్ కేడర్ ఐఏఎస్ అధికారి జి.సుబ్బారావు చీఫ్ సెక్రటరీగా ఉన్నారు. మోదీతో కలిసి పనిచేసేందుకు సుబ్బారావు నియమించిన ముగ్గురు అధికారుల్లో పికె మిశ్రా ఒకరు. అప్పటి నుంచీ ఇప్పటి వరకూ ఆయన మోదీతోనే ఉన్నారు. గుజరాత్ రోజుల నుంచి మోదీతో సన్నిహితంగా ఉన్న అధికారులు హిరేన్ జోషి, ప్రతీక్ దోషి (నిర్మలా సీతారామన్ అల్లుడు), సంజయ్ భవ్సర్, ఎకె శర్మ వంటి అనేక అధికారులు మోదీతో చాలాకాలంగా కొనసాగుతున్నారు. నిజానికి మోదీ ముఖ్యమంత్రి కాక ముందు కనీసం సర్పంచ్ బాధ్యతలను సైతం నిర్వహించలేదు కాని ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే పాలన గురించి నేర్చుకునేందుకు తన చుట్టూ ఉన్న అధికారులనే ఉపయోగించుకున్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకు ఐఏఎస్, జిల్లా అభివృద్ధి అధికారుల సదస్సును ప్రారంభించాలని సుబ్బారావు మోదీని ఆహ్వానించారు.

'మీరు దీపం వెలిగించి ఉపన్యసించి వెళ్లిపోతే చాలు..' అన్నారు. 'అక్కడేం జరుగుతుంది?' అని మోదీ అడిగారు. 'కలెక్టర్లు, డీడీఓల క్రింద ఉన్న అన్ని విభాగాలను సమీక్షిస్తాం' అని సుబ్బారావు చెప్పారు. నిజానికి ప్రతి ఏడాదీ ఈ సమావేశం ఒక తంతులా జరిగేది. మధ్యాహ్న భోజనం కాగానే అందరూ తమ తమ ప్రాంతాలకు వెళ్లిపోయేవారు. కాని ఈ సమావేశానికి హాజరైన మోదీ అక్కడ నుంచి కదల్లేదు. దీనితో వివిధ విభాగాల సెక్రటరీలు కూడా కదలకుండా అక్కడే కూర్చున్నారు. నోట్స్ తీసుకుంటూ ప్రశ్నలు అడుగుతూ మోదీ ప్రతి జిల్లాలో జరుగుతున్న కార్యక్రమాలను సమీక్షించారు. సమావేశం రాత్రి 11 గంటల వరకూ సాగింది. ఇలా అధికారుల నుంచి పాలనా వ్యవహారాల విషయమై పాఠాలు నేర్చుకున్న మోదీ తర్వాతి కాలంలో క్రమక్రమంగా అధికారులపైనే పట్టు సాధించగలిగారు. గుజరాత్‌లోనూ, ఢిల్లీలోను మోదీ పాలనలో అవినీతి గురించి చర్చలేకపోవడానికి వారే కారణం. మోదీ విజయ రహస్యం వెనుక కూడా అధికారుల హస్తం లేదని చెప్పలేం.

గత 24 సంవత్సరాలుగా ఒడిషాలో తిరుగులేని అధికారాన్ని చలాయించిన నవీన్ పట్నాయక్ ఈ సారి ఓటమిపాలు కావడానికి ఒక ఐఏఎస్ అధికారే కారణమని బిజూ జనతాదళ్ నేతలు ఆరోపిస్తున్నారు. నవీన్ పట్నాయక్ తన బాధ్యతల నిర్వహణలో ఐఏఎస్ అధికారులపై ఎక్కువగా ఆధారపడేవారు. తొలుత ఆయన తన తండ్రి హయాంలో ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న మహాపాత్ర అనే అధికారికి అన్ని బాధ్యతలు అప్పగించారు. మహాపాత్ర రాజకీయ అధికారాలు కూడా చలాయించారు. ఆయన తర్వాత బాధ్యతలు నిర్వర్తించిన పాండ్యన్ మరో అడుగు ముదుకు వేసి బిజూ జనతాదళ్ పార్టీని కూడా తన చెప్పుచేతుల్లోకి తీసుకున్నారు. పంజాబ్ కేడర్‌కు చెందిన పాండ్యన్ తన భార్య ఒడిషా అధికారిణి కావడంతో ఆ రాష్ట్రానికి మారారు. నవీన్ పట్నాయక్ పాండ్యన్‌ను పూర్తిగా విశ్వసించడంతో ఎన్నికల టిక్కెట్లు కూడా ఆయనే పంపిణీ చేయడం మొదలు పెట్టారు. నవీన్ అనారోగ్యాన్ని పాండ్యన్ తనకు అనుకూలంగా మార్చుకున్నారు. ఏ రాజకీయనాయకుడినీ నవీన్ పట్నాయక్‌ను కలుసుకోనిచ్చేవారు కాదు. 2023లో పాండ్యన్ తన పదవికి స్వచ్ఛంద పదవీ విరమణ చేసి పూర్తి స్థాయి బీజేడీ నాయకుడుగా మారారు. 2024 ఎన్నికలకు ముందు బీజేపీ నేతలు బీజేడీతో పొత్తు కోసం పాండ్యన్‌తోనే చర్చలు జరిపారు. ఈ చర్చలు విఫలమయ్యాయి. వేరే రాష్ట్రానికి చెందిన పాండ్యన్‌కు పార్టీని, ప్రభుత్వాన్ని అప్పగించడం ద్వారా ఒడిషా ఆత్మగౌరవాన్ని పట్నాయక్ తాకట్టు పెట్టారని నరేంద్రమోదీ ఎన్నికల్లో ఉధృతంగా ప్రచారం చేశారు. ఒక చరిత్రగల నేతను కూడా ఐఏఎస్ అధికారులు ఎంత భ్రష్టుపట్టించగలరో అన్నదానికి ఒడిషాలో జరిగిన మార్పు ఒక నిదర్శనం. రాజకీయ నాయకులకు ఇది ఒక గుణపాఠం కూడా!

'తొలి రోజుల్లో ఐఏఎస్‌లు నిజాయితీపరులుగా ఉండేవారు. కాని ఇవాళ వివిధ రంగాల్లో దేశం వైఫల్యాలకు కారణం ఐఏఎస్ అధికారులే' అని రిజర్వు బ్యాంక్ మాజీ గవర్నర్, కేంద్ర ఆర్థికశాఖ మాజీ కార్యదర్శి దువ్వూరి సుబ్బారావు ప్రముఖ జర్నలిస్టు కరణ్ థాపర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. 'సమర్థత, అంకితభావం, నిజాయితీకి ఐఏఎస్‌లు ఒకప్పుడు మారుపేరుగా నిలిచేవారు. కాని ఆ స్థానంలో ఇప్పుడు అసమర్థత, పరిపాలన పట్ల నిరాసక్తత, అవినీతి చోటుచేసుకున్నాయి' అని ఆయన వాపోయారు. ఐఏఎస్ పూర్వవైభవాన్ని, ప్రామాణికతను పునరుద్ధరించగలమా లేక వర్తమాన అవసరాలకు తగ్గట్లుగా ఐఏఎస్ వ్యవస్థనే సమూలంగా మార్చవలసిన అవసరం ఉన్నదా అన్న విషయంపై చర్చ జరగాల్సి ఉన్నది.

# వర్షాలు పడుతున్నాయి.. జ్వరాలు, జలుబు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటీ



వర్షాకాలం వచ్చేసింది. ఇప్పుడిప్పుడే చిన్న జల్లులు కాస్తా.. వర్షాలుగా మారుతున్నారు. ఈ కాలంలో రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. వాతావరణంలో మార్పులు కూడా రావచ్చు. ఫ్లూ, దగ్గు, జలుబు లాంటి ఇతర వైరల్ ఇన్‌ఫెక్షన్లు రాకుండా వర్షాకాలంలో అదనపు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. వాటిని నివారించేందుకు చిట్కాలు కూడా చాలానే ఉన్నాయి. వైరల్ ఇన్ఫెక్షన్లు, గొంతునొప్పి, దగ్గు, జలుబు మినహా దాదాపు ప్రతిదీ రుతుపవనాల్లో ఆహ్లాదకరంగా ఉంటుంది. వేడి, తాజా అనుభూతి నుంచి ఉపశమనంతో పాటు, రుతుపవనాలు ఈ వ్యాధులకు కారణమయ్యే చాలా సూక్ష్మజీవులను కూడా తీసుకువస్తాయి. వైరల్ జ్వరం అంటువ్యాధి, జ్వరం, సాధారణ ఫ్లూ, కడుపు సమస్యలు, స్వైన్ ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్లకు ఈ కాలం మరింత దోహదం చేస్తుంది. వైరల్ ఇన్ఫెక్షన్ అత్యంత సాధారణ లక్షణం జ్వరం. జ్వరం అనేది సాధారణంగా మీ శరీరం ఒక రకమైన బ్యాక్టీరియా లేదా వైరల్ ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి ప్రయత్నిస్తున్నదనే సంకేతం. ఈ వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్‌లను అరికట్టడంలో సహాయపడే కొన్ని ప్రభావవంతమైన చిట్కాలేంటో ఇప్పుడు చూద్దాం.

**1. పరిశుభ్రత**

సరైన పరిశుభ్రత పాటించడం వల్ల వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. భోజనానికి ముందు, తర్వాత, తుమ్ములు, దగ్గు, పెంపుడు జంతువులు, తోట పని, వాష్‌రూమ్‌ని ఉపయోగించడం లాంటి పనులు చేయడం సాధారణమైన విషయమే. కాబట్టి తినే ముందు, తర్వాత మీ చేతులను కడుక్కోవడం మర్చిపోకండి. అలాగే, బ్యాక్టీరియా వ్యాప్తి చెందకుండా ఉండటానికి మీరు మీ గాయాలు కాకుండా చూసుకోండి.

**2. ఇంట్లో వండిన ఆహారాన్ని తినండి**

మీరు తినే ఆహారమే,, మీకు వైరస్‌లు, ఇన్‌ఫెక్షన్‌లను కలిగిస్తుందన్న విషయం మర్చిపోకండి. వర్షాకాలంలో మీ రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తినడం మంచిది. ఈ కాలంలో బయటి ఆహారాన్ని తినడం మానుకోండి. ఇది చాలా సూక్ష్మక్రిములు సంతానోత్పత్తి చేయడంతో అపరిశుభ్ర వాతావరణంలో ఉండిపోయే అవకాశం ఉంది. వర్షాకాలంలో కట్ చేసిన పండ్లు, కూరగాయలను తినకుండా ఉండాలని కూడా సలహా ఇస్తారు.

**3. హైడ్రేటెడ్ గా ఉండండి**

మిమ్మల్ని మీరు బాగా హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం అనేది మెరుగైన ఆరోగ్యానికి ఉత్తమ చిట్కా. ఇది ఎల్లప్పుడూ మీకు అనుకూలంగా పని చేస్తుంది. ఇది మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతే కాకుండా ఇది వ్యాధులు రాకుండా చేస్తుంది, బరువు తగ్గడానికి సహాయం చేయడంతో పాటు, హైడ్రేటెడ్ గా ఉండడం వల్ల జెర్మ్స్, ఇన్ఫెక్షన్‌లతో పోరాడడంలో సహాయపడుతుంది.

**4. బాగా నిద్రపోండి**

ఆరోగ్యకరమైన రోగనిరోధక శక్తికి మంచి రాత్రి నిద్ర ముఖ్యం. నిద్రను కోల్పోవడం లేదా రోజుకు ఆరు గంటల కంటే తక్కువ నిద్రపోవడం వల్ల నిద్ర లేమికి దారి తీయవచ్చు. తద్వారా మీరు అలసిపోయినట్లు, అలసటతో ఉంటారు. ఇది మీ శరీరాన్ని బలహీనంగా చేస్తుంది. అంటువ్యాధులు, వైరల్ ఫీవర్‌ను అంటుకునే అవకాశం కూడా చాలా ఉంటుంది.

**5. కలుషితమైన నీటికి దూరంగా ఉండండి**

హైడ్రేటెడ్‌గా ఉండటం ఎంత ముఖ్యమో, నీరు స్వచ్ఛంగా, శుభ్రంగా ఉండేలా చూసుకోవడం కూడా చాలా ముఖ్యం.

**6. వంట చేయడానికి ముందు పండ్లు, కూరగాయలను కడగాలి**

సీజన్‌తో సంబంధం లేకుండా ఇది ఎప్పుడూ పాటించాల్సిన ఒక ముఖ్యమైన చిట్కా. వంట చేయడానికి ముందు, కూరగాయలు, పండ్లను బాగా కడగాలి. పండ్లు, కూరగాయలు మీ దగ్గరకు వచ్చే కన్నా ముందు, అవి దుమ్ము, ధూళి, హానికరమైన బ్యాక్టీరియాకు గురవుతాయి. ఇవి వైరల్ జ్వరం, ఇన్ఫెక్షన్‌లను కలిగిస్తాయి.

**7. జలుబు లేదా జ్వరంతో బాధపడుతున్నప్పుడు పంచుకోవడం మానుకోండి**

పైన చెప్పినట్లుగా, వైరల్ జ్వరం అంటువ్యాధి. మీరు ఇప్పటికే ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నట్లయితే లేదా జలుబు లేదా దగ్గుతో బాధపడుతుంటే, మీ ఆహారం, పానీయాలను ఎవరితోనూ పంచుకోవద్దు. వ్యాధి సోకిన వ్యక్తి నుంచి ఆరోగ్యకరమైన వ్యక్తిగా మారడానికి కొన్ని సూక్ష్మక్రిములు మాత్రమే అవసరం.

**8. నివారణ కంటే నివారణ ఉత్తమం**

వర్షాకాలంలో మిమ్మల్ని మీరు రక్షించుకోండి. వేడి సూప్‌లు, పులియబెట్టిన ఆహారాలు, ఎండిన పండ్లు, గింజలు, ఆకు పచ్చని కూరగాయలు వంటి కొన్ని రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాలతో మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోండి. ఫ్లూ వ్యాక్సిన్‌ని పొందండి. మీ చుట్టూ ఉన్న ఇతరులను కూడా అదే విధంగా చేయమని ప్రోత్సహించండి.

# బరువు తగ్గాలి... లేకపోతే ఎన్ని సమస్యలో!

## 200 కోట్లకు చేరువలో అధికబరువుతో బాధపడుతున్న వారి సంఖ్య

## 650 మిలియన్ల మంది ఊబకాయులే!

## హార్ట్ డిసీజ్ లు, క్యాన్సర్లకు అధికబరువుతో లింకు

## ఊబకాయులను వెంటాడే మధుమేహం!



ఒబేసిటీ... అదే స్థూలకాయం! ప్రపంచవ్యాప్తంగా అనేకమందిని వేధిస్తున్న సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) గణాంకాల ప్రకారం 2016 నాటికి ప్రపంచంలో 1.9 బిలియన్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. 2021 గణాంకాల ప్రకారం వారిలో 650 మిలియన్ల మంది ఊబకాయులేనట. 18 అంతకంటే ఎక్కువ వయసున్న వారిలో అధికబరువు, ఊబకాయంతో బాధపడుతున్నవారిని పరిగణనలోకి తీసుకుని డబ్ల్యూహెచ్‌ఓ ఈ నివేదిక రూపొందించింది. ఊబకాయం నివారణ, ఊబకాయులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య సంస్థ తాజాగా కార్యాచరణ రూపొందింది. బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) 30 పాయింట్లు దాటితే వారిని ఊబకాయులుగా పరిగణిస్తారు. బీఎంఐ 25 పాయింట్ల నుంచి 30 పాయింట్ల మధ్య ఉంటే వారిని అధిక బరువుతో బాధపడుతున్నవారిగా భావిస్తారు. ఒబేసిటి బాధితులు బయటకు కనిపించని జబ్బుల బారినపడే ముప్పు అధికం అని డబ్ల్యూహెచ్‌ఓ పేర్కొంది. ఊబకాయం వల్ల శరీరంలోని అవయవాలు, కీలక వ్యవస్థలు ప్రభావితం అవుతాయి. ముఖ్యంగా, గుండెను ఇది బాగా దెబ్బతీస్తుందట. 2012లో చోటు చేసుకున్న హృద్రోగ, స్ట్రోక్ మరణాల్లో అత్యధికులు ఒబేసిటీతో బాధపడుతున్నవారేనని వెల్లడైంది. అధిక బీఎంఐ కలిగివున్న వారిలో కార్డియోవాస్కులార్ వ్యాధులు గుట్టుచప్పుడు కాకుండా పెరిగిపోతున్నట్టు గుర్తించారు. అంతేకాదు, ఈ ఒబేసిటీ రక్తంలో చక్కెర స్థాయిలను కూడా ప్రభావితం చేస్తుంది. ఇది జీవక్రియలను అస్తవ్యస్తం చేయడం వల్ల మధుమేహం బారినపడే అవకాశాలు అత్యధికంగా ఉంటాయి. నడుం చుట్టూ ఉండే అదనపు కొవ్వు కారణంగా శరీరం ఇన్సులిన్ కు స్పందించే సామర్థ్యాన్ని కోల్పోతుంది. దాంతో కొవ్వులను, కార్బోహైడ్రేట్లను ప్రాసెస్ చేసే శక్తి తగ్గిపోతుంది. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగిపోతాయి.

అంతేకాదు, అధిక బరువు, ఊబకాయం వల్ల శరీరంలోని ఎముకలు, కీళ్లపై అధిక భారం పడుతుంది. ఒబేసిటీ ఉన్నవారు ఆస్టియో ఆర్థ్రయిటిస్ బారినపడే అవకాశాలు ఎక్కువ. ముఖ్యంగా, ఒబేసిటీ వల్ల అనేక శరీర భాగాల్లో క్యాన్సర్ కారక కణజాలం పెరుగుతుంది. ఐసోఫేగస్, పేంక్రియాస్, పెద్ద పేగు, పురీషనాళం, రొమ్ము, కిడ్నీ, గాల్ బ్లాడర్, గర్భకోశ క్యాన్సర్లకు ఒబేసిటీకి సంబంధం ఉన్నట్టు అనేక పరిశోధనల్లో వెల్లడైంది. అటు, మహిళల్లో గర్భధారణ, ప్రసవం తదితర అంశాలను కూడా ఊబకాయం ప్రభావితం చేస్తుంది. గర్భం నిలవకపోవడం, గర్భవతుల్లో కనిపించే మధుమేహం, ప్రీఎక్లాంప్సియా వంటి దుష్పరిణామాలు కలుగుతాయి. అధికబరువు, ఒబేసిటీ బాధితులు శ్వాస సంబంధ సమస్యలతోనూ బాధపడుతుంటారు. వీరిలో పేరుకుపోయిన కొవ్వులు హృదయ కుహరం సరళతను తగ్గిస్తాయి. ఊపిరితిత్తులకు అనుసంధానమైన శ్వాసనాళాలను కుచించుకుపోయేలా చేస్తాయి. ఊబకాయం తగ్గించుకోవడానికి సరైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం సులువైన మార్గాలు. చక్కెర, కొవ్వు ఉంటే ఆహారం పరిమితంగా తీసుకోవాల్సి ఉంటుంది. పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, శుద్ధి చేయని ఆహార పదార్థాలు, ప్యాకేజ్డ్ ఫుడ్ కు దూరంగా ఉండాలి.



ఆరెంజ్ దుస్తులలో నేహా శెట్టి అద్భుత మైన లుక్స్

# అనుపమ గ్లామర్ డోస్.. టాటూతో మైండ్ బ్లాక్



చూడగానే అందమైన చిరునవ్వుతో ఆకట్టుకునే క్యూట్ హీరోయిన్స్ లలో అనుపమ పరమేశ్వరన్ కూడా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఈ బ్యూటీ సినిమాలతో కంటే ఈ మధ్య ఫోటోషూట్స్ తోనే కుర్రాళ్ళ మనసును ఎక్కువగా దోచేస్తోంది. సోషల్ మీడియాలో ఏమాత్రం టైమ్ దొరికినా కూడా తన గ్లామరస్ ఫోటోలతో అందాలతో మాయ చేస్తోంది. ఇటీవల కాలంలో అమ్మడు ఒక్కసారిగా తన ఫాలోవర్స్ సంఖ్యను కూడా పెంచుకుంది. ఇక అనుపమ పరమేశ్వరన్ హై గ్లామరస్ పాత్రలు చేస్తే మాత్రం మామూ లుగా ఉండదు అనేలా దర్శనమిస్తోంది. రీసెంట్ గా అమ్మడు ఒకవైపు ట్రెడిషన్ ను హైలెట్ చేస్తూనే మరొకవైపు తన గ్లామర్ ను కూడా ఎలివేట్ చేసింది. అందమైన చీరలో అను పాప టాప్ లో తన టాటూ హైలెట్ అయ్యేలా దర్శనమిచ్చింది. అంతేకాకుండా నడుము అందాలు మరింత హైలైట్ అయ్యే విధంగా మరొక స్టిల్ ఇచ్చింది. ఈ ఫోటోలు చూసిన ఓ వర్గం ఫ్యాన్స్ అయితే నిజంగా నమ్మలేకపోతున్నాము అంటూ ఆమె అందాలను పొగిడేస్తున్నారు. ఇక అనుపమ పరమేశ్వరన్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 9 ఏళ్ళు పూర్తయింది. అయితే ఈ తొమ్మిదేళ్ల కాలంలో సక్సెస్ ఫెయిల్యూర్ తో సంబంధం లేకుండా అవకాశాలు అయితే అందుకుంటుంది. గత ఏడాది ఆమె ఐదు సినిమాల్లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అందులో ముఖ్యంగా కార్తికేయ 2 బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం కూడా ఈ బ్యూటీ చేతిలో మంచి సినిమాలు ఉన్నాయి. అందులో ఏది సక్సెస్ అయినా కూడా మరొక రేంజ్ కు వెళుతుంది అని చెప్పవచ్చు. ముఖ్యంగా టిల్లు స్క్వేర్ క్రేజీ ప్రాజెక్టు పై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అలాగే మాస్ మహారాజా రవితేజ ఈగల్ సినిమా ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాపై కూడా పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ అవుతున్నాయి. ఇక లిస్టులో మరొక మలయాళం సినిమా కూడా ఉంది. ఇక తెలుగులో మరో రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇక రాబోయే టిల్లు స్క్వేర్ - ఈగల్ సినిమాలు మంచి సక్సెస్ అయితే మాత్రం అనుపమ మరో లెవెల్లో ఆఫర్స్ అందుకునే అవకాశం ఉంటుంది. చూడాలి మరి పాప లక్కు ఎలా మారబోతుందో.



ఈషా గుప్తా యొక్క అద్భుతమైన క్లిక్‌లు

## పిక్ టాక్ : అందాల శ్రద్ధ విందుతో దాస్

సిద్ధు ఫ్రమ్ సికాకుళం సినిమాతో 15 ఏళ్ల క్రితం ఇండస్ట్రీకి పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రద్ధా దాస్. అందం విషయంలో చాలా మంది స్టార్ హీరోయిన్స్ ఈమె ముందు దిగదుడుపే అనడంలో సందేహం లేదు. అందాల ఆరబోత చేయడంలో ఈమె ముందు మరెవ్వరు నిలువరు. అయినా కూడా కాలం కలిసి రాలేదు.

ఎంతటి అందాల ఆరబోత చేసినా, ఎంతగా కష్టపడ్డా కూడా సినిమాల్లో ఈ అమ్మడికి దక్కుతున్న ఆఫర్లు అరాకొర మాత్రమే. లక్కీగా తన అందం తో, అందాల ఆరబోత ఫోటోలతో ఏకంగా 15 ఏళ్లు ఇండస్ట్రీలో కొనసాగుతూనే వస్తుంది. ఆకట్టుకునే అందంతో పాటు అలరించే ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అని మరోసారి నిరూపితం అయ్యింది.

%యాశ్రీంశీ =ఘుప% - యానిమల్ చూశాక.. రానా నాయుడుపై రానా వ్యూ ఇదీ!



తాజా ఫోటో షూట్ లో అందాల ముద్దుగుమ్మ శ్రద్ధా దాస్ ఆకట్టుకుంది. క్లోజప్ లో క్లీవేజ్ షో చేస్తూ వావ్ అనిపించింది. కవ్వించే చూపులతో అదరగొడుతుంది. అందాలను శ్రద్ధగా ఫోటో షూట్ ద్వారా నెటిజన్స్ కు అందించడం ఈ అమ్మడికే సాధ్యం అంటూ మరోసారి ఈ ఫోటోలు నిరూపించాయి అంటూ నెటిజన్స్ మరియు ఈ అమ్మడి అభిమానులు మాట్లాడుకుంటున్నారు.

నెట్టింట తెగ సందడి చేస్తున్న ఈ ఫోటోలు చూసి చాలా మంది ఇంతటి అందగత్తెకు రావాల్సిన ఆఫర్లు రావడం లేదు, దక్కాల్సిన గుర్తింపు దక్కడం లేదు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెట్టింట ప్రస్తుతం సందడి చేస్తున్న ఈ ఫోటోలను మీరు ఒక లుక్కేయండి.

ఇప్పటికి కూడా ఐటం సాంగ్స్ తో పాటు సినిమాలో కీలక పాత్రలకు మరియు వెబ్ సిరీస్ లకు ఈ అమ్మడిని సంప్రదిస్తున్న వారు చాలా మంది ఉన్నారు. అయితే కొన్ని ప్రాజెక్ట్ లకు మాత్రమే ఈమె ఓకే చెబుతుంది. ఏ సినిమా పడితే అది చేయను అంటోంది.